విజయ సిందూరము
రిజిష్టర్డ్
స్త్రీలహిస్టీరియా, కుసుమ వ్యాధులను హరించును.
తులము రు. 4-0-0
శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హైడ్రాబాదు-పఠాణీరు

ఆంధ్రపత్రిక

SINGER THE DEPENDABLE RADIO
సింగర్ రేడియోలు

The Andhra Patrika, Madras. } Regd No. M 1118 Vol. 35 No. 94 MONDAY 5th JULY 1948 వెల ఒక అణా { Founder: K. Nageswara Rao

పశ్చిమ పాకిస్థాన్‌లో అతి ప్రమాదపరిస్థితి

ప్రజలను మభ్యపెట్టేందుకు భారత దేశంపై విద్వేష ప్రచారం

సర్వ ప్రమాదములను ఎదుర్కొనుటకు ఇండియా సంసిద్ధత

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 3: పాకిస్థాన్ బాధలన్నిటికీ ఇండియాయే బాధ్యురాలన్న అభిప్రాయమును ఒకదానిని ప్రజలలో కలుగజేసి, తమ పరిపాలనయెడ దేశములో ఆనాటి కానాడు ప్రబలిపోవుచున్న అసంతృప్తినీ, అశాంతినీ ఇండియాయెడ విద్వేషముగా పరిణమింపజేయుటకు పాకిస్థాన్ ప్రభుత్వము విశ్వ ప్రయత్నములు కావించుచున్నదని వర్తమానములు వచ్చుచున్నవి.

పాకిస్థాన్‌లో నాలుగు మూలలా అశాంతి ద్యోతకమైంది. పశ్చిమ పాకిస్థాన్‌లో పరిస్థితులన్నీ అల్లకల్లోలముగా ఉన్నవి.

సింధుతో కలాపీ విదారపై అభిప్రాయ భేదములు వైషమ్యములు రాజుకొనుచున్నవి; సరిహద్దు రాష్ట్రంలో, పఠానిస్థాన్ కార్టిర్ వ్యవహారములుబీద, అశాంతి బయలుదేరినది. పశ్చిమ కంటాలులో ద్వాదసాంబుక సమస్యలు, మంత్రివర్గ సమస్యలూ నిరంతర కుర్చీలు బారితియుచున్నవి. ఈ అశాంతిని అంతనూ ఇండియాయెడకి ఎద్దేషముగా పరిణమింపజేయుటకై పాకిస్థాన్ రాజకీయనాయకులు, పత్రికలద్వారాను, వ్యంగ్యచిత్రముల ద్వారాను, రేడియోల ద్వారాను, సభలు సమావేశాల ద్వారాను ఇండియా వ్యతిరేక ప్రచారమును విసుగు విరామం లేకుండా సాగించుచున్నారు.

ఇండియామీదికి ముస్లింలను రెచ్చగొటుటకై పాకిస్థాన్ చేయుచున్న ప్రయత్నములు, హైద్రాబాదు వ్యవహారమును ఒక విస్పష్టమైన దృష్టాంతంగా పేర్కొనవచ్చును. ఈ పరిణామము లన్నిటినీ, న్యూఢిల్లీ ప్రభుత్వవర్గములు జాగ్రత్తగా గమనించుచూనే ఉన్నవి. పాకిస్థాన్ నాయకులు సాగించుచున్న ఈ చర్యలు ఇక్కడి రాజకీయజ్ఞులకు కొంత ఆందోళన విరక్తి కలిగించుచున్నవి. భారతదేశమును బలిష్ఠమొనర్చి సర్వశక్తి సంపన్నమొనర్చుటయే తన ప్రధాన కర్తవ్యముగా ఇండియా ప్రభుత్వం పరిగణించుచున్నది; ఈ లక్ష్యమును సాధించుటలో ఇండియా ప్రభుత్వం శక్తివంచనలేకుండా కృషిచేయగలదని మనం విశ్వసించవచ్చును.

జాతీయాభిమానులపై చైనా కమ్యూనిస్టుల దౌర్జన్య చర్యలు

నాన్‌కింగ్, జులై 2: అంతర్జాతీయ కమ్యూనిస్టు కుహనాచారవాదులకు మార్షల్ తిటోకు పూనుకు ఏర్పడేదానికి కారణమైన జాతీయాభిమానం చైనా కమ్యూనిస్టు నాయకులనుకూడా బాధిస్తున్నట్లు చైనా సమాచార శాఖ ఉపమంత్రి నేడు ప్రకటించారు.

1947 సంవత్సరంలోనే కమ్యూనిస్టు పక్షంలో జాతీయాభిమానం కలవారని 100 మందిని బర్తరఫుచేయడం, ఉన్నత పదవుల్లో ఉన్న 80 మందిని ఉపసంహరించేయడం జరిగిందనికూడా ఈయన వెల్లడించారు.

యుద్ధ పరిస్థితి

నాన్‌కింగు, జులై 3: మధ్యచైనా ఆక్రమణనిమిత్తం దక్షిణంలోనాన్ మైదానంలో మాదుకోలుపలద్రిందటి ప్రారంభమైన ప్రధానమైన యుద్ధంలో కమ్యూనిస్టులపై పున గాయపడినవారు, మరణించినవారు 20 వేలమంది ఉంటారని ప్రభుత్వానుకూల వార్తలు తెలుపుచున్నవి. ప్రభుత్వసేనలలో 5 లేక 6 వేలమంది క్షతులే మరణించిరనీ, వారిదే క్రమంగా స్థానాలు అగుచున్నదనికూడా ఆ వార్తలు తెలుపుచున్నవి. పోరాడే ప్రభుత్వ సైన్యాల సహాయార్థం నాంకు పెద్ద సైనిక దళములు గత 12 గంటలలో యుద్ధరంగమునకువచ్చి ఉరికినవట.

కెయ్ ఫెంగ్‌కు 35 మైళ్లు పడ్చిమంగా ప్రభుత్వ కీలక సైన్యకేంద్రం చెంగ్‌ఫాకు కమ్యూనిస్టు ప్రమాదం అతి సమీపంలోనికి వచ్చినది.

స్వతంత్ర మంచూరియా స్థాపనకు రష్యా సన్నాహాలు

టోకియో, జులై 2: స్వతంత్ర మంచూరియా రాజ్యమును స్థాపించడానికి రష్యనులు సన్నాహాలు చేస్తున్నట్లు "మైనిచి" అనే పత్రిక నేడు ప్రకటించింది. చెనుక జపానువారి కీలుబొమ్మ రాజుగా ఉన్న హెన్రీపుయి ఈ క్రొత్త రాజ్యానికి అధిపతిగా ఉంటారు. చెంగ్ ఎప్రిల్‌లో ఎమ్యూనిస్టులు కిరిన్‌ను ఆక్రమించిన రష్యనులు రష్యన్‌లు ఈశ్వరం ప్రదేశంలో మంచూరియా రాజ్యానికి సంబంధించిన చర్యలకాన్ని ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

సర్ వాల్టర్ మాంక్టన్

ఇంకా నైజాంకు సలహా లివ్వడానికి సంసిద్ధత

లండన్, జులై 3: మొన్నటనే ఇండియా నుండి తిరిగి వచ్చిన సర్ వాల్టర్ మాంక్టన్ తాను ఇకముందుకూడా రాజ్యాంగ సలహాదారుగా పనిచేయుచుండుననీ, అవసరమైనచో ఇంటనే ఇండియాకు రాగలననీ నేడు పైజాలకార్ జేబిన్ వార్తలందించెను.

యుగోస్లావియా - ఆల్బేనియా ఆర్థిక సంబంధాల తెగతెంపు

బెల్‌గ్రేడ్, జులై 3: యుగోస్లావియాతో తనకున్న ఆర్థికసంబంధములన్నింటిని ఆల్బేనియా తెగత్రెంపులు చేసుకొన్నది. లోగడ కుదుర్చుకొన్న ఆర్థికపదం బడికలను రద్దుచేసి వైచింది.

యుగోస్లావియా నిపుణులంతా 48 గంటలలోగా అల్బేనియాను విడిచిపోవలసిందిగా ఉత్తర్వులు జారీచేయబడెనని" అని యుగస్లావ్ వార్తాసంస్థ నేడు వెల్లడించెను.

యుగోస్లావియాతో, తన ఆర్థిక సంబంధముల తెగతెంపుల విషయమై, వైరావాల్‌లోని యుగోస్లావియా రాయబారికి జులై 1వ తేదీన పంపిన లేఖలోనే ఆల్బేనియా ప్రభుత్వం తెలియజేసెనని యీ వార్తాసంస్థ తెలిపెను. జూన్ 30వ తేదీన పంపిన లేఖలో, యుగోస్లావియా నిపుణులు ఆల్బేనియాను విడిచిపోవలసిందిగా ఆదేశించబడెను. ఈ నిపుణులలో, టెక్నీషియన్లు, ప్రొఫెసర్లు, యుగోస్లావ్ పౌరులు గూడా ఉన్నారు. ఆల్బేనియా ఘనర్నిర్మాణార్థం పనిని యుగోస్లావియా అక్కడికి పంపెను.

ఉభయ దేశములను ఆర్థికముగా ఒక సమాన్యాగా యోచ్చాటు చేయుటకు ఎవమతి దురుపతి సంకుచుల తొలగింపుకు సన్నాహించుచూ, 1946 సంవత్సరాంతమున యుగోస్లావ్ ఆల్బేనియాలు ఒక ఒప్పందమును కుదుర్చుకొన్నవి. ఆర్థికసంబంధముల సంపర్కాన్ని స్వేచ్ఛకు ఈ ఒడంబడికలో అవకాశం కల్పింపబడెను. ఆల్బేనియాను పారిశ్రామికముగా ఘనర్నిర్మించే బాధ్యత ఒడంబడిక ప్రకారం యుగోస్లావియా వహించెను.

యుగోస్లావియా ఆక్షేపణ

ఆర్థిక ఒడంబడికలను రద్దుచేసినందులకు, ఆల్బేనియాకు యుగోస్లావియా ఆక్షేపణ లేఖను పంపినట్లు యుగోస్లావియా వార్తాసంస్థ చెల్లడించెను.

మార్షల్ టిటోలో చిత్రపటాన్ని చించి పారవేసినందులకు; యుగోస్లావియా ఆల్బేనియాలో వైద్య ప్రాథమికుల పనిని నూటెగసల పరికరముల రవాణాను ఆపుచేసినందులకు; ఆల్బేనియా ప్రభుత్వమునకు సంబంధించిన సైనిక రాయబారియు ఉద్యోగిని బర్తరఫు చేసినందులకు మొత్తం మీద ఆక్షేపణ లేఖలను యుగోస్లావియా ప్రభుత్వం ఆల్బేనియాకు పంపెను.

ఉభయ ప్రభుత్వముల మధ్య యేర్పడిన విచారములను పరిష్కరించుటకు ఇంతవరకే ఒక కమిషనును నియమించుటకు సంసిద్ధత పింపెనా యుగోస్లావియా ఆల్బేనియాకు సూచించెను.

ఖమ్మంమెట్టువద్ద రైలు బండిపై రజాకార్ల దాడి

విలువగల వస్తువుల దోపిడి

విజయవాడ, జులై 3: గత అర్ధరాత్రి ఖమ్మంమెట్టు రైలుస్టేషనుకువచ్చిన పాసింజరురైలుబండిపై 200 మంది సాయుధ రజాకార్లు దాడిచేసి ప్రయాణీకులను బాకులతోను, కర్రలతోను విపరీతంగా కొట్టి, దాదాపు నాలుగు రూపాయలవిలువగల ఆస్తిని దోచుకొనిపోయిరి. ఈ దోచుకొనిన ఆస్తిలో 60 చేతి గడియారములు, అనేక ఫౌంటెన్ పెన్నులుగలవు. ఈ సాయుధ రజాకార్లు రైలు పై వారిచేయుచున్న సమయంలో 'పాకిస్థాన్ జిందాబాద్, పాకిస్థాన్ జిందాబాద్' అని నినాదములుచేసిరి. కొందరుమంది సాయుధ రజాకార్లు మధిరస్టేషనువరకు ఆ రైలులో సేవచ్చి మిగిలిన ప్రయాణీకులను బాధించినట్లు ఆస్తిని కొల్లగొట్టుకొనిపోయిరి.

హైదరాబాదు ఏజంట్లు అరెస్టు

విజయవాడ, జులై 3: గతరాత్రి విజయవాడ రైల్వేపోలీసు అధికారులు విజయవాడ రైల్వేస్టేషనులో హైదరాబాదు సంస్థానమునకు చెందిన యిద్దరిని అరెస్టు చేసిరి. ఒక నూజివీడునుండి వీరు హైదరాబాదు సంస్థాన సైన్యమునకు బందరు, గుంటూరు, ముస్లిములను రిక్రూటుచేయుచుండిరని వారివద్దనున్న పత్రములవల్ల తెలుస్తున్నది.

యూనియనులో నిజాం ఏజంట్లు

నాగపురము, జులై 3: హైదరాబాదు ఏజంట్లు భారత యూనియనును ముస్లిమ్ పౌరులలో దుష్ప్రచారము చేయుచున్నారనుటకును, హైదరాబాదు సంస్థానములోనికి ప్రవేశించవలసినదిగా సంఘీయులను ప్రోత్సహింప ప్రయత్నించుచున్నారనుటకును సాక్ష్యము పుష్కలముగాకలదు. హైదరాబాదు సంస్థాన భూభాగములోనికి నాటివెళ్ల ప్రయత్నించుచుండగా సి. ఐ. పోలీసులు యిరువల కొంతమంది ముస్లిములను అరెస్టుచేసియుండిరి. ఈ ముస్లిములు తాము హైదరాబాదు సైన్యములో చేర నుద్దేశించుచున్నట్లు ఒప్పుకొనిరి. హైదరాబాదులో సంపన్నులగు హిందువులను దోచుకొనుట సులభమని ఆశలుపెట్టి ఈ ఏజంట్లు ముస్లిములను హైదరాబాదు తీసికొనిపోవ ప్రయత్నించుచున్నారని తెలియుచున్నది. అ. ప్రె

దిగుమతి వ్యాపారానికి అధిక సౌకర్యాలు

కంట్రోల్సు సడలిస్తూ ప్రభుత్వప్రకటన

(స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, జులై 3: భారత ప్రభుత్వము కొన్నిరకముల విదేశవస్తువుల దిగుమతిపై ప్రస్తుతం అమలులోఉన్న కంట్రోల్సును తొలగించి, వాటిని దేశములోకి ఎవరుబడితే వారు యథేచ్ఛగా దిగుమతి చేసుకొనుటకు వీలుగా జనరలు లైసెన్సు ఇచ్చినది. అయితే, ఇవ్వడము జారీచేసిన జనరలు లైసెన్సు, స్టెర్లింగు ప్రాంత దేశములలోనూ, సులభసాధ్యముగా సంపాదించ వీలైన కరెన్సీగల మరికొన్ని ఇతర దేశములలోనూ ఉత్పత్తిఅయ్యే కొన్ని నిర్దిష్టవస్తువులకు మాత్రమే వర్తించును.

పరిశ్రమలలో ఉపయోగపడే అనేకరకముల ముడిపదార్థములూ, వాణిజ్యపరమైనవీ పూర్తిగా ఉత్పత్తికాని స్థితిలోఉన్న కొన్ని తయారీ వస్తువులూ ఈ జనరలు లైసెన్సుకింద చేర్చబడినవి; ఈ లైసెన్సు తక్షణమే అమలులోకి వచ్చును.

భారత ప్రభుత్వం నేడు ఈ ప్రకటన చేసెను: గత అర్థ సంవత్సరంలో మనవిదేశీ ద్రవ్యపరిస్థితి ఏవిధంగా ఉన్నదీ పరిశీలించినమీదట, సులభసాధ్య కరెన్సీప్రాంతవస్తువులపై దిగుమతి కంట్రోల్సును కొంచము సడలించవచ్చునని భారత ప్రభుత్వము నిర్ణయించినది. ఈనిర్ణయానుసారం, కొన్నిరకముల వస్తువులను జనరల్ లైసెన్సు కింద దిగుమతిచేసుకొనుటకు వీలైన వస్తువులలో ప్రధానమైనవి ఇవి: రాతినార; బార్లీ, రోలర్, రెండ్ చేరింగులు; కొన్ని చేతిపరికరములు; కొన్ని ఇతరమైన మాపక పరికరములు; కాగితము; గ్లాసు, ఎమెరీపేపరు; గ్రాఫైట్ కార్బన్ రాడం మూసలు; పెట్రోలు కిరసనాయిలుతోనడిచే ఇంజన్లు; జనసమార మిల్లులలో ఉపయోగపడే కొన్ని అంతర్భాగ వస్తువులు, తీగలు, విద్యుచ్ఛక్తి ప్రసారకపదార్థములు, గ్రాఫైట్ కార్బన్ ఎలక్ట్రోడ్లు; కొన్ని విద్యుచ్ఛక్తి పరికరములు; కొన్ని వైద్య వస్తువులు; బట్టలమిల్లులలో భాగములు; బట్టల పరిశ్రమలో ఉపయోగించే కొన్ని రాసాయనిక పదార్థములు; అట్టకుపరంగులు; పసుపులు; చేపలు; జెన్నా; పాలపొడి; పర్చాసాలు; సుగంధద్రవ్యములు కొన్ని రకాలనూనెగింజలు; రజను; లక్క; కొన్నిమందులు; పత్తి ఉన్నినూలు; పత్తిఉన్నిబట్టలు; గరాజ్ పరికరములు; డ్రైన్లు; మోటారుకారు భాగాలు; ఫౌంటెన్ పెన్నులు; పెట్రోలియమ్ పదార్థములు; కొన్ని రసాయన వస్తువులు; ముద్రణా యంత్రములు; ధర్మామీటర్లు; సూర్యుడివద్దని యంత్రములు; కొన్నినూబంతులు. ఇత్యాది.

బడినవి. జనరల్ లైసెన్సు ఆధ్వని మిగతా దేశముల వస్తువులపై దిగుమతి కంట్రోల్సు ఉంటాయి; వీటి విషయంలో అనుసరించదలచిన లైసెన్సు విధానమును త్వరలోనే వెల్లడింపబడును. సులభసాధ్య కరెన్సీ ప్రాంతములనుండి జనరలు లైసెన్సు కింద ఇప్పుడు కొత్తగా దిగుమతిచేసుకొనుటకు వీలైన వస్తువులలో ప్రధానమైనవి ఇవి: రాతినార; బార్లీ, రోలర్, రెండ్ చేరింగులు; కొన్ని చేతిపరికరములు; కొన్ని ఇతరమైన మాపక పరికరములు; కాగితము; గ్లాసు, ఎమెరీపేపరు; గ్రాఫైట్ కార్బన్ రాడం మూసలు; పెట్రోలు కిరసనాయిలుతోనడిచే ఇంజన్లు; జనసమార మిల్లులలో ఉపయోగపడే కొన్ని అంతర్భాగ వస్తువులు, తీగలు, విద్యుచ్ఛక్తి ప్రసారకపదార్థములు, గ్రాఫైట్ కార్బన్ ఎలక్ట్రోడ్లు; కొన్ని విద్యుచ్ఛక్తి పరికరములు; కొన్ని వైద్య వస్తువులు; బట్టలమిల్లులలో భాగములు; బట్టల పరిశ్రమలో ఉపయోగించే కొన్ని రాసాయనిక పదార్థములు; అట్టకుపరంగులు; పసుపులు; చేపలు; జెన్నా; పాలపొడి; పర్చాసాలు; సుగంధద్రవ్యములు కొన్ని రకాలనూనెగింజలు; రజను; లక్క; కొన్నిమందులు; పత్తి ఉన్నినూలు; పత్తిఉన్నిబట్టలు; గరాజ్ పరికరములు; డ్రైన్లు; మోటారుకారు భాగాలు; ఫౌంటెన్ పెన్నులు; పెట్రోలియమ్ పదార్థములు; కొన్ని రసాయన వస్తువులు; ముద్రణా యంత్రములు; ధర్మామీటర్లు; సూర్యుడివద్దని యంత్రములు; కొన్నినూబంతులు. ఇత్యాది.

జనరల్ లైసెన్సు వర్తించనిదేశములు:

(1) కేంద్ర, ఉత్తర, దక్షిణ అమెరికాలలోని దేశములు. (వీటిలో మధ్య బ్రెజిల్ ఫ్రీ ఉద్యోగులకు మాత్రం జనరల్ లైసెన్సు వర్తించును) ఫిలిప్పీన్ దీవులు.

(2) జర్మనీలోని బైజోనియా, బెల్జియమ్, నెదర్లాండ్సు, పోర్చుగల్ వలసప్రాంతములు (ఇండియాలోనివి తప్ప) జపాను.

(3) దక్షిణాఫ్రికా.

జులై 3వ తేదీ గల ఇండియా ప్రభుత్వ గెజిట్‌లో దీని నిగూర్చిన వివరములన్ని ప్రచురింపబడినవి.

నేటి బెర్లిన్ విషమస్థితికి జర్మనీ విభజనే కారణం

సోవియట్ గవర్నర్ విమర్శ

బెర్లిన్, జులై 4: బ్రిటిష్, అమెరికన్, ఫ్రెంచి అధికారులు జర్మనీ విభజించుటకల్లనే బెర్లిన్‌లో నేడే బిమమ్దిని సంభవించినని, యిందుకు బాధ్యత పూర్తిగా పాశ్చాత్య మిత్రమండలిదేనని సోవియట్ మిలిటరీ గవర్నర్ మార్షల్ సోకొలొవస్కీ విలేకరులకు, అమెరికన్, ఫ్రెంచి మిలిటరీ గవర్నర్లకు స్పష్టీకరించెను.

బ్రిటిషు మిలిటరీ గవర్నర్ సర్ బ్రియాన్ రాబర్ట్సుకు ప్రత్యేకం పంపిన విజ్ఞప్తిని పురస్కరించుకొని, బెర్లిన్ పరిస్థితిని చక్కదిద్దే నిమిత్తం, పాశ్చాత్యమిత్రమండలి జర్మన్ మిలిటరీ గవర్నర్లతో సమావేశమగుటకు సోకొలొవస్కీ అంగీకరించెను. ఆ ప్రకారమే ఈ సాయంత్రము బ్రిటిషు మిలిటరీ గవర్నర్ సర్ రాబర్ట్సుకు బ్రియాన్, అమెరికన్ మిలిటరీ గవర్నర్ లూసియస్ క్లే, ఫ్రెంచి డిప్యూటీ మిలిటరీ గవర్నర్ కోనియట్ గారలు, బాల్కన్ బర్గ్‌లోని సోకొలొవస్కీ ప్రధాన కార్యాలయమునకు విచ్చేసిరి. బెర్లిను ప్రాంతపు పశ్చిమ ప్రాంతాల మధ్య రాకపోకల, సరాకాల యిబ్బందిని గూర్చి వల్లుర గార్నర్లు చర్చించిరి గాని ఫలించలేదు. "బెర్లిను పరిస్థితి యథాతథంగానే ఉన్నది యేమో మనలేము" అని సమావేశానంతరం అమెరికన్ ఉద్యోగి ఒకరు అనెను.

"జర్మనీని రెండు ముక్కలుగా చేయుటకలదని బ్రిటిషు, అమెరికన్ ఫ్రెంచి ప్రభుత్వం నిర్ణయించినదాన్నే, ఇప్పుడు పాశ్చాత్య మిత్రమండలి ప్రతినిధు

(2వ పేజీ చూడుడు)

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో విజయభేరి మ్రోగించుచు ప్రదర్శింపబడుచున్నది.

శ్రీ మురళీ పిక్చర్సువారి

భక్త త్రియాళ

భక్తిముక్తిదాయకము, మహత్తర పౌరాణిక గాథ.

డైరెక్టరు:—జి. ఆర్. రావు.

నటనటీనటులు

గగ్గయ్య, రాజారావు, సి. ఎస్. ఆర్. సుందరమ్మ, కుంపట్ల, కేసరి, కమలనాభ ప్రసాద్ మున్నగువారు.

విజయనగరం, రాజమండ్రి, విజయవాడ, ఏలూరు, గుడివాడలలో ప్రదర్శింపబడుచున్నది.

త్వరలో

గుంటూరు, కాకినాడ, చీరాల, విశాఖపట్టణము.

స్వాతంత్ర్యభంగమునకు ఆర్థికపీడనమునకు భారతదేశము సహింపదు

ఆచార్య ఎన్.జి. రంగా హెచ్చరిక: గ్రాడే హామీ

సాన్‌ఫ్రాన్సిస్కో, జులై 2: పనపారిశ్రామికాభివృద్ధికి విదేశీయులు ద్రవ్యసహాయము చేయుటలో భారతదేశపు పెట్టుబడిదార్లు విదేశీయ పెట్టుబడిదార్లు ఒడంబడిక చేసికొనుట భారతదేశమున అంతమాత్రము యిష్టములేదని అంతర్జాతీయ కార్మికసంస్థ సభకు భారతరాయబారివర్గ సభ్యుడుగా విచ్చేసిన ఆచార్య ఎన్. జి. రంగాగారు నేడు హెచ్చరిక గావించిరి.

ఇటీవల భారతదేశములో జరిగిన ఆసియా దేశముల ఆర్థికసభలలో ఇండియాలో అమెరికన్ రాయబారిగానుండిన మైత్రీ గ్రేడ గావించిన ప్రకటనకు సమాధానమొసగుచూ ఆచార్య రంగాగారు పత్రికా ప్రతినిధిసభ జరిపెను. ఆ సభలో ఆయన యిట్లుచెప్పెను:

"భారతదేశమునకు ఇతర ప్రాచ్యదేశములకు అమెరికా పెట్టుబడిద్రవ్యము అవసరమైనయెడల అమెరికావారికి ప్రతిఫలము వచ్చునని, భద్రత యుండునని హామీ యొసంగవలెనని గ్రేడీ చెప్పెను. మా సర్వస్వాతంత్ర్యమునకు ఆర్థిక స్వాతంత్ర్యమునకు భంగముకలుగుట కొప్పుకొన్నప్పుడే అమెరికా మాకు పెట్టుబడిద్రవ్యము అందజేయుమను ధోరణి మాకు కలుగునట్లు గ్రేడీగారు చేసిరి. మా భారత పెట్టుబడిదార్లను, అమెరికను పెట్టుబడిదార్లను ఒడంబడికలు చేసికొనుట మా కెంతమాత్రము యిష్టము లేదు. ఇదియే మా పార్టీ పైఖరి. ఎంత పెట్టుబడిద్రవ్యము వచ్చునన్నారో, ఏ మార్గముల పై అది వచ్చునన్నారో మేము పెయంగ పరిశీలిస్తాము. నిర్మాణాత్మకమగు విధానము, ప్రసంగమునందని వివిధదేశములలో ప్రణాళికాత్మకమగు బలపడుట భారతదేశము యిప్పటికంటె దృఢశక్తిమంతమై యుండుటకును విదేశములు తమపెట్టుబడి ద్రవ్యమును, తమ ప్రజలను పెంపొందించుటకు అందజేయుచుల భారతదేశము సంతసించును. భారతదేశమును బలపడదేశముగా చేయుటకు యిట్టి సహాయమును ఉపయోగించే యెడల భారతదేశము ప్రతిఫలించును.

భయమునకు కారణములేదని గ్రేడీ

వాషింగ్టన్, జులై 2: అమెరికావారి పెట్టుబడి ద్రవ్యము, ఇతర విదేశముల పెట్టుబడి ద్రవ్యము భారతదేశములోనికి రావడానికి పోటీ పడుచున్నదనే భయము మాకు లేదు. ఇదే మా పార్టీ పైఖరి. ఎంత పెట్టుబడిద్రవ్యము వచ్చునన్నారో, ఏ మార్గముల పై అది వచ్చునన్నారో మేము పెయంగ పరిశీలిస్తాము. నిర్మాణాత్మకమగు విధానము, ప్రసంగమునందని వివిధదేశములలో ప్రణాళికాత్మకమగు బలపడుట భారతదేశము యిప్పటికంటె దృఢశక్తిమంతమై యుండుటకును విదేశములు తమపెట్టుబడి ద్రవ్యమును, తమ ప్రజలను పెంపొందించుటకు అందజేయుచుల భారతదేశము సంతసించును. భారతదేశమును బలపడదేశముగా చేయుటకు యిట్టి సహాయమును ఉపయోగించే యెడల భారతదేశము ప్రతిఫలించును.

స్టెర్లింగ్ నిల్వల విడుదలపై ఇండియా-బ్రిటన్ ఒడంబడిక

ముసాయిదాకు భారతప్రభుత్వామోదం

న్యూఢిల్లీ, జులై 3: బ్రిటిష్ ప్రభుత్వ ప్రతినిధులతో భారత ప్రతినిధివర్గం స్టెర్లింగ్ నిలవల గురించి జరుగుచున్న సంప్రతింపుల ఫలితముగా ఒక ఒడంబడిక ముసాయిదా రూపొందినదనీ, ఆ ముసాయిదాను భారత ప్రభుత్వం ఆమోదించినదని తెలుస్తున్నది. భారత ప్రతినిధివర్గ నాయకుడు దుర్గాప్రసాద్ ఖట్టాలు, ఇతర సభ్యులు జులై 9న బయలుదేరి రావలెనని తెలుస్తున్నది. ఒడంబడిక ముసాయిదాతో ఆర్థికశాఖా కార్యదర్శి సరయారి రాఘవాచారి రెండు రోజులక్రితం ఇక్కడికి వచ్చారు. ఒడంబడికపై వచ్చేవారం సంతకాలు జరుగునని తెలుస్తున్నది. ఒడంబడిక లండనులోనూ, ఢిల్లీలోనూ ఏకకాలంలో ప్రకటింపబడునని తెలుస్తున్నది.

ఒడంబడిక విచారాలను గురించి ఏమీ తెలియడంలేదు గాని ఈ ఒడంబడిక రెండు మూడు సంవత్సరములవరకేనని, సాలుకు 8 కోట్ల స్టెర్లింగ్‌ను బ్రిటిన్ విడుదల చేస్తుందని తెలుస్తున్నది.

బోల్షివిక్ ఆరంభదశలో అతి రథులు, మహారథులముందు "అనామకుడు" గాఉండినజోసెఫ్‌స్టాలిన్



ట్రాట్‌స్కీ

అమెరికాలాంటి ప్రజాస్వామిక రాజ్యములో ఉండడం తటస్థించిఉంటే జోసెఫ్ స్టాలిన్ ఏదో ఒక పట్నంలో రాజకీయ నాయకుడుగానైనా, ఒక పారిశ్రామిక పెద్దగానైనా, నిర్భయుడై, కరుడుగట్టిన జాదరిగానైనా, లేక లెక్కలేనన్ని పర్యాయములు కారాగారములకు పోయివచ్చిన దారిదోపిడిగా నిలాగానైనా ఎదిగియుండేవాడు. కర్కశమైన నియంతృత్వంలో ఆయన ప్రధానామాత్యుడు. జాతిజనకుడు. ప్రజల ఆరాధనాదైవము. ఆయన చిన్నతనమునుండీ అనేక ఆకాంక్షలను భంజించినాడు. ఇతరులతన్ని అక్కసుగా చూచేవారు. లోలోన ఎన్నో సంఘర్షణలు ప్రజ్వరిల్లుతూ ఉండేవి. అనేకరకములైన అసూయలు అతనిలో ఉండేవి. వీటన్నిటికి సోవియట్ నియంతృత్వంలో విజృంభణకు కావలసినంత అవకాశం జోసెఫ్ స్టాలిన్‌కు లభించింది.

1879 వ సంవత్సరం డిసెంబరు 21 వ తేదీన స్టాలిన్ జన్మించాడు. యూరపు ఖండం అంతమై ఆసియాఖండం ఆరంభించే జయార్జియా పర్వతప్రాంతములలోని గోరీ అనే బస్తీ. ఇతని జన్మస్థలం. ఇతని అసలు పేరు జోసెఫ్ విస్సారియోనోవిచ్. దాగమెలిలి లెనిన్, ట్రాట్‌స్కీ, లిట్వినోఫ్, జినోవీఫ్ వలెనే స్టాలిన్‌గూడా తరువాత పెట్టుకున్న పేరు. స్టాలిన్‌అంటే ఉక్కు అని అర్థం. స్టాలిన్ తండ్రి విస్సారియన్, చాలా దీనుడు. కొత్తచెప్పులు కుట్టడం, పాతచెప్పులు బాగుచేయడం కాలక్షేపం చేస్తూఉండేవాడు. విపరీతంగా తాగేవాడు. కనుకనే స్టాలిన్ జీవితచరిత్రలో ఎక్కడా తండ్రి వాసి కిటికీన్ ప్రస్తావి ఎక్కువగా కన్పించదు. స్టాలిన్ తల్లి కాథరిన్. ఒక బానిస కూతురు. పరమభక్తురాలు. క్రైస్తవ మతావిశ్వాసం మెండు. తనకొడుకును ఒక మతగురువుగా తయారుచేయాలని అభిలషించి అతని 7-వ ఏట ఒక మతపాఠశాలకు పంపింది. ఆరేళ్లలో చదువు పూర్తి చేసుకొని పాఠశాలనుండి బయటికి వచ్చి వేశాడు. తిరువాత జియార్జియా రాజధాని టప్లిస్‌లోని మతపీఠంలో ఇతన్ని చేర్చింది. ఇంటిలోనే ప్రచ్ఛన్నంగా విప్లవకార్యక్రమం సాగిస్తున్నవారిన్ని కలుసుకొని తమతో పాటు పనిచేయించసాగారు. వారితోకలసి గుప్తంగా విప్లవకార్యక్రమాన్ని కొనసాగించుతూ ఉండేవాడు. మార్క్స్, లెనిన్ లక్షరాలు దేవుడ్ని, జీసస్‌ను కదలిచేశాడు. 1899 మే 29 వ తేదీన ఇతన్ని సెమినరీనుండి బహిష్కరించేవరకూ అతను అందులో అంటూనే వచ్చాడు.

రాజకీయజీవిత ప్రారంభదశ

అప్పట్నుంచీ స్టాలిన్ త్రికాలాల్లో ఈ విప్లవ కార్యకలాపాన్నే కొనసాగిస్తూ వచ్చాడు. తన సంఘటితశక్తిని, ఉద్యోగాన్ని, నిర్మాణ కౌశల్యాన్ని శ్రామిక వర్గముల రాజకీయ కూటముల నేర్పాటు చెయడానికీ, బోల్షివిక్కు పక్షంలో సభ్యులను చేర్చడానికీ, ధనికవర్గంపైనా, జార్ ప్రభుత్వంపైనా సమ్మెలు సాగించడానికీ వినియోగించాడు. క్రాంతి కార్యక్రమ నిర్వహణలో కార్మికులకు శిక్షణ ఇవ్వగల్గి ఉండేవాడు. జైళ్లలో ఇతన్ని ఉంచలేకపోయినవి. పోలీసులు ఇతన్ని పట్టుకొని, సైబీరియాకు పంపిస్తే తప్పించుకొని మళ్లీ టిఫ్లిస్‌కు వచ్చి వేశాడు. బాకు, బాటుం కూడా ఇతర ప్రాంతములలోను కాకసస్ నగరములలోనూ క్రాంతి కలాపములను సాగించుతూ ఉండేవాడు.

ఉద్యమకారుడి ధనాగారం ఏర్పడినప్పుడు, ఒకవేళ అయినా, ఆయనతో కలసి పని చేస్తున్నవారు మరి కొంతమందీ, ఒక పెద్ద బ్యాంకును దోపిడి చేశారు. అప్పట్లో కరెంటు రూపంలో 30 లక్షలుగానే ఉండేది. అయినా కాస్త్రీ అంతా తిరుగులేనిది. కమిస్సు 30 లక్షలుగానే ఉండేది. అయినా కాస్త్రీ చరణ అంటే అలనికి గల ఉత్సాహం నాయకత్వాన్ని సమర్థించుకు రాగల శక్తి వల్ల బోల్షివిక్కు పక్షకాకసస్‌కాకు నాయకులలో ప్రముఖుడైనాడు. అలాడు ఎప్పుడు, ఏవిషయం గురించి విచారించినా సూటిగా ఖండితంగా విచారించుతాడు. 1905 వ సంవత్సరంలో క్రాంతి వెల్లువ రష్యాను ఊపివేస్తున్న రోజుల్లో ఒక కార్మికుల సభలో ఈ విధంగా ఉపన్యసించాడు: "విజయాన్ని సాధించేందుకు మనకు జాగ్రత్తగా కావాల్సిందేమిటి? ఇందుకు మనకు ముఖ్యంగా మూడు విషయాలు. కావాలి 1. ఆయుధాలు, 2. ఆయుధాలు, 3. ఆయుధాలు. "బోల్షివిక్ పక్షం ఇతరులకు గుర్తుపట్టేటట్టుగా దుర్గం అనీ, రాజకీయాలు సైనిక కలాపం అనీ ఆ సందర్భంలోనే ఆయన ప్రకటించాడు.

అప్పటికీ ఇప్పటికీ అంతే

ఆ మనస్తత్వంలో ఈ నాటికీ ఎలాంటి మార్పు లేదు. 1935 మే మాసంలో ఫ్రాన్సు ప్రధాని లవాల్ సోవియట్ ప్రధాని స్టాలిన్‌తో రాయబారాలు స్వయంగా మాస్కోవచ్చి సాగించాడు. రోమన్ కాథలిక్కుల విషయంలో ప్రత్యేక దాక్షిణ్యం చూపకలసిందని లవాల్ స్టాలిన్ కోరాడు." ఇందులకు పోపు నాకు ఎక్కువ సహాయకారిగా ఉండగలడు" అని లవాల్ విన్నవించుకొన్నాడు.

"ఓహోహో! అలానే పోనా? ఆయనకు ఎన్ని సైనికదళాలున్న వేమిటి?" అని స్టాలిన్ వేళాకోళంగా జవాబిచ్చాడు.

స్టాలిన్ సంఘనిర్మాణ శక్తికి, విప్లవోద్యమం అంటే ఆయనకు గల అభిమానానికి మెచ్చి పార్టీవారు రాత్రిన్ని పీటర్స్‌బర్గులో 1905 డిసెంబరు మాసంలో జరిగిన బోల్షివిక్ పక్ష సభకు ప్రతినిధిగా పంపారు. 1906 లో స్టాక్‌హోమ్, 1907 లండనులో జరిగిన బోల్షివిక్ సభలకూ హాజరైనాడు. రష్యావదలి వెళ్లినప్పుడల్లా కొద్ది వారాలపాటు మాత్రమే బయట దేశాల్లో ఉంటూ వచ్చాడు. ఉన్నత సంస్కృతి, పరిజ్ఞానంగల వారి మధ్య ఉండడం అతనికి ప్రాణంమీదకు వచ్చినట్లు ఉండేది. ఏ కాడికి తన మాటవింటూ, తన కిలుపును ఆలిస్తున్న రష్యన్ కార్మికుల మధ్య ఉంటేనే అతనికి ఇంటిపట్టున ఉన్నట్లుండేది.

లెనిన్ అభినందన

కాకసస్ పర్వతప్రాంత బోల్షివిక్ పక్ష అగ్రనాయకుడైనాడు స్టాలిన్ అనతికాలంలోనే. కొద్దివాళ్లు ఎక్కడ పట్టున్నారా అని బోల్షివిక్ పక్ష అధిపతి లెనిన్ చెయ్యిళ్లతో చూస్తూ వుండేవాడు. అప్పట్నుండు స్టాలిన్ బుజం తడుతూ బోల్షివిక్ పత్రికల్లో అత్యన్నతంగా రాసి ఇ్రాస్తూ అక్కడక్కడికి పుత్తరాలు ఇచ్చి పంపుతూ ఉండేవాడు లెనిన్. ఈ ప్రశంసలన్నింటినీ స్టాలిన్ అతిజాగ్రత్తగా భద్రపరచి ఉంచుకున్నాడు. మిత్రబృంద సమావేశాలు లేక మన్నికిలలపై ఆతని గండయాత్ర తీవ్రమైంది. అతి కఠినంగా వారిని విమర్శించుతూ వచ్చాడు.

స్టాలిన్ జన్మదేశం జియార్జియాలో మధ్యయుగం నాటివలు కొద్దిగా ఉన్నాయి. గ్రామాల్లోనూ బస్తీల్లోనూ యువరాజులు వర్గిల్లుతూ ఉన్నారు. దారిదోపిడిగాళ్లు విచ్చలవిడిగా తిరుగుతూ ఉండేవారు. కొత్తగా కొంజాబాలువారు సైనిక దుస్తులతో స్వైరవిహారం చేస్తుండేవారు. కీచులాటలు, కజ్జాలు గొలవప్రదమైన సంప్రదాయంగానే ఉంటున్నవి. స్టాలిన్ ఈ సంప్రదాయాన్ని రాజకీయాల్లో ప్రవేశపెట్టాడు. శత్రువును చంపేవరకూ వదిలేవాడుగాడు. తుదకు తనవారని అభిప్రాయం. శత్రువు కంటబడితే చంపకూడా సిద్ధపడేవాడు. ద్వేషం, అసూయ కార్పణ్యం, సాహసం ఒక్కసారి పైకి బట్టువడేటట్టు చేస్తవి. బోల్షివిక్కులు ఇరవైమంది పోటాపోటీవారు పెచ్చుకువారు. పెట్టినే బిక్కులు ఇతన్ని ద్వేషించేవారు అసహ్యించుకునేవారు.

ప్రథమ ప్రపంచ సంగ్రామం

ఇంకోపిటర్స్‌బర్గ్‌లో పోలీసువారు 1913 వ సంవత్సరంలో ఇతన్ని పట్టుకొని పారిపోకుండాలా ఏ మాత్రం అవకాశంలేని అర్కటిక్ ప్రాంతాలకు పంపించివేశారు. మానససంచారంలేని అ ప్రదేశాలకు ప్రాంతాల్లో మునుగునియంతకాలమనిపున్న ఇతను ప్రథమ ప్రపంచ సంగ్రామం సరిచి వివాడు. 1914, 15, 16, 17 సంవత్సరాల్లో అతను అర్కటిక్ జైలుకే పోయి ఉండిపోయాడు. కాని ఇతర జేల్లో వున్న లెనిన్‌తోనూ, యితర బోల్షివిక్కు నాయకులతోనూ ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతూనే ఉండేవాడు. అయినా కాస్త్రీ పక్షాలకు ఇతనికి ఇంటిపట్టున ఉన్నట్లుండేది.



లెనిన్

పక్షాలకు జార్ ప్రభుత్వం అనుమతించింది. అవకాశం యిచ్చింది.

జార్ పరిపాలన అప్పటికి కట్టుబట్టి ప్రజాభిమానాన్ని కోల్పోయి, ఏ మాత్రం తెలివితేటలులేక పతనానికి సిద్ధంగాఉంది. ఆదుమయంలో మిత్రవాదనాయకులు లాంగ్, అలెగ్జాండర్ కెరెన్‌స్కీ, 1917 మార్చిలో రెండవనికాల్సను బలవంతంగా రాజ్యపరిత్యాగం చేయించకలిగారు. "ప్రపంచం లోకల్లా స్వేచ్ఛగలదేశంగా రష్యాను" కొత్త రిపబ్లికన్ ప్రభుత్వం తయారు చేసిందని కమ్యూనిస్టులు కూడా అంగీకరింపవలసి వచ్చింది. సైబీరియా కూపములనుండి ఇతర కారాగారములనుండీ, స్టాలిన్, కెమెనల్ మున్నగు బోల్షివిక్ నాయకులు అనేకమంది విముక్తులైనారు. అందరూ రష్యా రాజధానికి ప్రయాణమైనారు. ట్రాట్‌స్కీ అమెరికానుండి వచ్చాడు. జినోవీఫ్ రాడెక్ తదితర బోల్షివిక్ ప్రముఖులతో లెనిన్ స్విట్జర్లాండ్‌నుండి వచ్చాడు.

లెనిన్‌కు పక్కతాళం వేసిన రోజులు

సెంట్ పీటర్స్‌బర్గ్ స్టేషన్‌లో లెనిన్ దిగులుదిగాడు. సాయుధ శకటాన్ని అధిష్ఠించి కొత్త ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఘోరంగా విమర్శించాడు. అతని ప్రసంగం వింటున్నవారంతా ఆశ్చర్యచకితులైనారు. ఇంకా రష్యాను యుద్ధంలో ఉంచినందుకూ, విప్లవాత్మకమైన సంస్కరణలను అమలు జరుపనందుకూ కెరెన్‌స్కీ ప్రభుత్వాన్ని "చీల్చి చెండాడి"వాడు. కాస్సు నిలదొక్కుకోగానే నూతన ప్రభుత్వంపట్ల సమాధాన పైఖరిని అనుసరించినందుకు స్టాలిన్‌ను, కెమెనల్‌ను ఖండించాడు. సరిగ్రాత్త, సోవియట్ ప్రభుత్వం కావాలని లెనిన్ ప్రకటించాడు. స్టాలిన్ "అవును" అన్నాడు, అంతే—

ఆ తరువాత స్టాలిన్ ఎన్నడూ లెనిన్‌తో భేదించలేదు. ఎప్పుడూ ఆయనతో ఏకీభవిస్తూనే ఉండేవాడు.

కెరెన్‌స్కీ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి లెనిన్ పన్నాగం పన్నడం ప్రారంభించాడు. ఈ పథకంలో ట్రాట్‌స్కీని తన అంతరంగిక సహచరునిగా నియోజించుకున్నాడు. స్టాలిన్‌కు ప్రధానమైనదే అయినా ద్వితీయ స్థానమే లభించింది. "విప్లవమునకు సంబంధించిన కార్యక్రమాన్నంతా ట్రాట్‌స్కీయే నిర్వహించినట్లు స్టాలిన్‌కూడా ఒప్పుకున్నాడు.

బోల్షివిక్ విప్లవ నాయకులు

కాని ఇది స్టాలిన్‌కు చాలా బాధాకరమైంది; తన లోటుపాట్లేవో తనకు తెలుసును. లెనిన్ ప్రాజ్ఞుడు, గొప్పప్రవక్త, ప్రజలకు ఆయనయందు అపారమైన గౌరవం, భక్తికుంది. విప్లవ వ్యూహాన్నంతా ఆయనే వ్యవస్థగా తయారుచేసి నడిపించాడు. ట్రాట్‌స్కీ గొప్పవక్త. చక్కగా వ్రాస్తాడు. సంఘ నిర్మాణంలో గొప్ప ప్రతిభ, ప్రాబల్యం ఉంది. అన్నిటినీ మించిన గొప్ప ఆకర్షణశక్తి ఉంది. తన వాగ్ధోరణితో జనాన్ని ఊగించేవాడు. ప్రజల సుస్వరాలుగా ఉంచగలడు. అతడు లెనిన్‌కు నీడగాఉంటూ ఉండేవాడు. జినోవీఫ్, కామెనెవ్, సోకోల్నికోఫ్, కొల్లనటాయ్, స్వెర్డ్లోవ్, బుఖారిన్ మొదలైనవారంతా బోల్షివిక్ పక్షంలో అతిరథులు, మహారథులు. గొప్పసంస్కృతిగలవారు. తార్కికులు, చాలా అనుభవంగలవారు, పేరు, ప్రతిష్ఠ ఉన్నవారు. వీరందరిమధ్యా స్టాలిన్ చంద్రునిముందు నక్షత్రంలాగా ఉండేవాడు. ఆ సంగతిని ఆయన గ్రహించే ఉంటాడు. ఆయన గ్రంథాలు వ్రాయలేదు. పెద్దవక్తగాడు. జియార్జియన్‌యాసతో మాట్లాడుతూ ఉండేవాడు. బయట ప్రపంచంసంగతి ఏమీ తెలియదు. స్విట్జర్లాండ్‌లో లెనిన్‌తో ఉంటూ ప్రతి విషయాన్నీ కూలంకషంగా చర్చించే బృందాల్లో ఇతను ఎన్నడూ లేడు. అలాంటి వివాదాల్లో పాల్గొని ఉండలేదు. వీరందరి మధ్యా స్టాలిన్ ఏకో పరాయివాడుగా ఉంటూ ఉండేవాడు.

కొ పీ టైటి.

హైద్రాబాదుపై ఆర్థికదిగ్బంధం

జీవితావసరవస్తువుల ధరల పెరుగుదల: షేరు ధరలతగ్గుదల

ముస్లిమేతరులు దుర్భర యాతన లనుభవిస్తున్నారని నిజాం ప్రభుత్వోద్యోగి వివరణ

[స్వకీయ విలేఖరి]

విజయవాడ, జులై 3: హైదరాబాద్‌పై ఇండియా ప్రభుత్వము ఆర్థిక దిగ్బంధం జరుపుటవలన కలిగిన ఫలితములను హైదరాబాద్ ప్రభుత్వోద్యోగి యిట్లు చెప్పెను. నిత్యజీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయినవి. కొన్ని కొన్ని సరుకుల అసలు ఆ వస్తువులే మచ్చునకు కూడ కనుపించుటలేదు. పౌను ఉప్పు ఖరీదు హైదరాబాదు ద్రవ్యమానంలో 8 అణాలు అమ్ముచున్నది. కప్పు టీ 4 అణాలు అమ్ముచున్నది. కాఫీ హోటళ్ళు పనిచేయుకాలము కూడ చాలవరకు తగ్గించబడినది. ఖరీదైన విదేశీ సిగరెట్లు అసలు దొరకటమే లేదు. సంస్థానంలో తయారగుచున్న చార్‌మినార్ సిగరెట్లనే అందరు కాల్చుచున్నారు. ఆ సిగరెట్లు ధరకూడ పెట్టె 1 కి 0-1-6 నుండి 0-2-6 వరకు పెరిగినది. మధ్య తరగతి వారు బీదలు, ముఖ్యంగా ముస్లిమేతరులైనవారు యీ ఆర్థిక దిగ్బంధంవలన యమయాతనల ననుభవించుచున్నారు. పరిస్థితులు యీ విధంగానే కొంతకాలం వరకు కొనసాగినచో ముస్లిములు, ముస్లిమేతరులు అను భేదం లేకుండా అందరు దుర్భరయాతనలనుభవింపవలసివచ్చును. అని అతడు చెప్పెను. ఇండియా ప్రభుత్వము హైదరాబాదుపై ఆర్థిక దిగ్బంధన అమలుజరుపుటను గురించి సంస్థానంలోని ముస్లిమేతరులు ఎట్లు భావించుచున్నారని అడుగగా, యీ ఆర్థిక దిగ్బంధం వలన దుర్భరయాతన లనుభవించవలసినది తామే నన్న విషయం వారికి తెలియునని అతడు చెప్పెను. అయినప్పటికి ఆర్థిక దిగ్బంధం అమలు జరిపినందుకు వారు యిండియా ప్రభుత్వమును అభినందించుచున్నారు. ఎందుకంటే రజాకార్ల రాజ్యము నుండి ఏదో విధంగా తాము బయటపడుటకు ఇండియా ప్రభుత్వం జోక్యంచేయవలసినదే వారు భావించుచున్నారు. ఈవిషయంలో వారు ఇంతకంటె ఘోర యాతనల నెదుర్కొనుటకు కూడ సిద్ధముగా నున్నారు. వారి నైతిక బలం ఉచ్ఛస్థితిలోనున్నది. అనికూడ అతడు చెప్పెను.

లింగగిరి పరగణాపై ఆర్థిక దిగ్బంధం

నిజాంప్రభుత్వం మునగాల లింగగిరి పరగణాలపై ఆర్థిక దిగ్బంధనం యథాప్రకారంగా కొనసాగిస్తూనే వున్నది. లింగగిరి పరగణాకు చెందిన 12 పరుకు బండ్లు జడ్డయ్యపేటనుండి లింగగిరికి వస్తూ వుండేగా హుజూరునగరు చవటపల్లి మార్గ మధ్యమున 29 తేది ఉదయం రజాకార్లు చుట్టు ముట్టజేసి బండ్లు, ఎద్దులు, ఉప్పు, బెల్లం సామాను యావత్తు దోచుకొని హుజూరునగరు తీసుకవెళ్లినారు. మొత్తం ఆస్తి విలువ 12 వేలు అని తెలియుచున్నది. ఒక బండిమనిషినికూడా తీసుకవెళ్ళినారు.

హైదరాబాద్ మార్కెట్ పరిస్థితి

హైదరాబాద్, జులై 3: ఇండియా ప్రభుత్వ ఋణపత్రాలను నిజాం చేతులు మార్చడానికి వీల్లేకుండా ఇండియా ప్రభుత్వం జారీచేసిన ప్రత్యేక ఆర్డినెన్సు వలన హైదరాబాదు స్టాక్ ఎక్సేంజి లో షేర్ల ధరలు విపరీతంగా పడిపోయినవి. గురువారంరోజున మార్కెటు మూసివేళకు అజంజాహిమిల్సు షేరుధర రు. 276, ఉస్మాన్ సాహి మిల్సు షేరుధర రు. 263-8-0 ఉన్నవి. ఇండియా ప్రభుత్వం ప్రత్యేకంగా ఆర్డినెన్సును జారీచేసిందన్న వార్త రేడియోలో రాగానే అజంజాహిమిల్సు షేరు ధర రు.270లకు ఉస్మాన్ సాహిమిల్సు షేరు ధర రు. 260లకు పడిపోయినది. శుక్రవారం ఉదయం మార్కెటు ప్రారంభమైనప్పుడు అజాంజాహి మిల్సు షేరు ధర రు. 256, ఉస్మాన్ సాహి మిల్సు షేరు ధర రు 255 ఉన్నవి. అరోజున మార్కెటు మూసివేళకు అజంజాహి మిల్సు షేరు ధర రు. 257-8-0, ఉస్మాన్ సాహి మిల్సు షేరు ధర రు. 250 ఉన్నవి. అనగా ఒక రోజులో అజంజాహి మిల్సు షేరు ధర రు 15, ఉస్మాన్‌సాహి షేరు ధర రు 14 లు తగ్గుదల ఏర్పడినది. నేడు అజంజాహి మిల్సు షేరు ధర రు. 254 ఉస్మాన్‌సాహిమిల్సు షేరు ధర రు 244 ఉన్నవి. గురువారంనాడు ఎం. ఎస్. కె. మిల్సు షేరు గరిష్టధర రు 93 లు ఉన్నది. మార్కెటు మూసివేళకు రు 87 ఉన్నది.

నిన్నటి రోజున షేరు రు 85 కుగాని రు 84 నకు గాని కొనుటకు ఎవరూ ముందుకు రాలేదు. జీవితావసర వస్తువులధరలు విపరీతంగా పెరిగిపోయినవి. ప్రస్తుతమున్న నిల్వలు నెలకంటె ఎక్కువ రావని వ్యాపారవర్గాలు అభిప్రాయపడుచున్నవి. 40 శేర్ల పక్కలధర రెండు రోజులధర పూర్వం రు 115 లు ఉండేది. ఇప్పుడు రు 185 లు ఉన్నది. 2½%, 3%, 2¾% గల ఇండియా ప్రభుత్వ ప్రామిసరీనోట్లు వరుసగా 100-13-0, 101-11-0, 99-14-0 లకు అమ్ముబడినవి. గత రెండుదినములలోను పై విలువలలో గమనించదగిన మార్పులేమీ లేవు. పరిస్థితి యీవిధంగా ఉండుటకు కారణం, ఈ ప్రామిసరీ నోట్లను కొనుచున్నవారు సంస్థాన బ్యాంకువారేననీ, ఇండియాప్రభుత్వం ఆర్డినెన్సు వేగంగా జారీచేయుటవలన ఇండియాప్రభుత్వ ఋణపత్రము లున్నవారు వాటిని ఇండియా ద్రవ్యమానంలోకి మార్చుకొను అవకాశం కొరకలేదనీ వ్యాపారవర్గాలనుబట్టి తెలియుచున్నది. లేకపోయినచో ప్రామిసరీ నోట్ల విలువకూడ బాగా తగ్గిఉండేది.

నాగపురములో రక్షణశాఖ కార్యదర్శి

నాగపురము, జులై 3: ఇండియా ప్రభుత్వ రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎచ్. ఎమ్. పటేలుగారు యిచ్చటికి వచ్చి యిచ్చట ఆరుగంటలుండి నేటి అపరాహ్ణ సమయమున ఢిల్లీకి బయలుదేరి వెళ్లిరి. ఆయన 'ఒక ప్రత్యేకమైన పని'మీద వచ్చెనని చెప్పిరి. (అ. ప్రె.)

సరిహద్దున కామత్‌గారి పర్యటనం

నాగపురము, జులై 3: రాజ్యాంగ పరిషత్ సభ్యుడును; అధినివేశ శాసనసభ రక్షణ స్థాయిసంఘ సభ్యుడును అగు శ్రీ ఎచ్. వి. కామత్‌గారు బేరార్-హైదరాబాదు సరిహద్దున నాల్గురోజులు పర్యటింపనేటి రాత్రి యిచ్చటినుండి బయలుదేరి వెళ్లుచున్నారు. ఈ పర్యటనములో కొంతమంది సైనికాధికారులు ఆయనతో నుండురు. జులై 7 న శ్రీ కామత్‌గారు నాగపురమునకు తిరిగి వచ్చెదరు. (అ. ప్రె.)

బొంబాయి పోలీసులకు రజాకార్లకు సంఘర్షణ

బొంబాయి, జులై 3: అకల్ కోట పోలీసులు కొంతమంది తమ నెదుర్కొని కాల్పులు జరిపిన హైదరాబాద్ సైనికులను, సాయుధ రజాకార్లను తరిమివేసినారని బొంబాయి ప్రభుత్వము నేడొక ప్రకటనలో తెలియజేసెను. జూన్ 24 న అకల్‌కోట తాలూకా వాగ్దరిగ్రామానికి దగ్గరలో మూడు శవములున్నవని వార్త వచ్చెను. ఇవి రాగానే పోలీసుసబ్‌ఇన్‌స్పెక్టరుపోలీసు సిబ్బందితో ఆ శవములసరించిన పూర్తి వివరములను తెలుసుకొనుటకు అక్కడకు వెళ్లెను. పోలీసు అధికారి సరిహద్దులోకి రాగానే నిజాం పోలీసులు, సాయుధ రజాకార్లు పొదలలోదాగుకొని యున్నారని గ్రహించెను. అయినప్పటికి ధైర్యంతో అశవములను లారీలో వేయించి తిరిగివచ్చుచుండగా రజాకార్లు నిజాంపోలీసులు, యూనియన్‌పోలీసులపై దుసాకులు కాల్చ ప్రారంభించిరి. పోలీసు అధికారి కూడ తిరిగి తుపాకులకాల్పులనిపించెను. తన వారికాల్పులపించెను. యూనియన్ పోలీసులధాటికిరజాకార్లు, నిజాంపోలీసులుతట్టుకొనలేక సంస్థానంలోకి పారిపోయిరి. యూనియన్ పోలీసులు సురక్షితంగా అకల్‌కోట చేరగల్గిరి. మనపక్షమున ఎవ్వరూ మరణించలేదు. అని ఆ ప్రకటనలో తెలియజేయబడెను.

సంస్థాన విద్యార్థి కాంగ్రెస్

విజయవాడ, జులై 2: హైదరాబాద్ విద్యార్థుల విస్తృత సమావేశం మన్నాడులో గతవారంలో జరిగెను. స్టేటు కాంగ్రెసు కార్యాచరణసమితి అధ్యక్షుడు శ్రీ దిగంబరరావు బిందూగారు ప్రారంభోపన్యాస మిచ్చిరి. స్టేటుకాంగ్రెసు నాయకత్వాన్ని బలపరుస్తూ తీర్మానించి, విద్యార్థులంతా పోరాటాన్ని యథాప్రకారం కొనసాగించటానికి ఏకగ్రీవంగా నిశ్చయించిరి.

హిందూ ఉద్యోగి అరెస్టు

కొత్తగూడెం, జులై 1: స్థానిక కాలరీకు హెడ్డాఫీసులో గ్రాడ్యుయేటుగా పని చేస్తున్న యమ్. బాలకృష్ణరావుని, హైదరాబాదు రక్షణ చట్టంక్రింద స్థానికపోలీసులు అరెస్టుచేసినారు. (ఒ. వి.)

సోవియట్ గుర్నర్ విమర్శ

(1-వ పేజీ తరువాయి)

లకు బెర్లిన్ విషయం ఎందుకు స్పష్టపరచరావలెను దానిని గురించి వారెందుకు ఆందోళన పడవలెను. బెర్లిన్లో, సోవియట్ ఆక్రమిత జర్మనీ భూభాగంలో వున్నది. ఆర్థికముగా, సోవియట్ ఆక్రమిత జర్మనీ అంతర్భాగమే బెర్లిన్.

"సోవియట్ అధికారుల ప్రమేయము లేకుండగనే, కనీసం వారికి తెలుపకుండగనే, బ్రిటిష్, ఫ్రెంచి అమెరికన్ ప్రతినిధులు జర్మనీ భవిష్యత్తుకు సంబంధించిన కొన్ని నిర్ణయములుచేసి తద్వారా జర్మన్ ప్రజాశ్రేయస్సుకు విరుద్ధముగా ప్రవర్తించిరి. అని గవర్నర్‌ల సమావేశంలో సోకోలోవిస్కీ ప్రసంగించినట్లు జర్మన్ పత్రిక ప్రకటించింది.

యివ్వాళ మధ్యాహ్నంవరకు 941విమానములు 4 వేల టన్నుల ఆహార పదార్థములను చేరవేసినవి. ఒక సెలకు సరిపోను ఆహారపదార్థములను విమానముల ద్వారా చేరవేయుటకు రెండువారములు పట్టునని విమానోద్యోగులు అంచనావేసిరి.

రష్యాకు పాశ్చాత్య మిత్రమండలి ఆక్షేపణ?

పడమటి జర్మనీకి బెర్లిన్‌కు రాకపోకల మార్గములను తెలుపవలసిందని, బ్రిటిష్ మిలిటరీ గవర్నర్ సర్ బ్రియన్ రాబర్ట్సన్ చేసిన సూచననే సోవియట్ మార్షల్ సోకోలోవిస్కీ అంగీకరించక పోయినయెడల, పరిస్థితి ఉపద్రవకరంగా మారగలదని, బ్రిటన్, అమెరికా ప్రాన్సులు, సంయుక్తముగా మాస్కోకు ఆక్షేపణ పంపుట జరుగవచ్చునని నేటి ఉదయం లండన్‌లో అభిప్రాయపడిరి.

ఆక్షేపణపత్రం ముసాయిదా తయారైనదని, లండన్‌లో ప్రస్తుతం యిది పరిశీలింపబడుచున్నదని తెలియవచ్చెను.

అచార్య రంగా హెచ్చరిక

(1-వ పేజీ తరువాయి)

యులు పొందుచున్న భయమునకెట్టి కారణము తనకు కనబడుటలేదని ఇదివరలో భారతదేశమునందు అమెరికన్ రాయబారిగా నుండిన డా॥ హెన్రీగ్రాడీగారు నేడు చెప్పిరి. ఏథన్సులో అమెరికన్ రాయబారి పదవి స్వీకరించుటకు త్వరలో గ్రీసు వెళ్లుచున్న డా॥గ్రాడీగారిట్లు చెప్పిరి:—

"విదేశీయ పెట్టుబడి ద్రవ్యము విశేషముగా వచ్చేయెడల భారత ఆర్థికవ్యవస్థను ఉపద్రవము కలుగునను భయము భారతీయులు నాదరించియున్నది. దీర్ఘకాలము పోరాడి తాము సాధించిన రాజకీయ స్వాతంత్ర్యము ఆర్థికాధిపత్యము వల్ల గుమనిపోకుండ చూచుటకు వారు కృతనిశ్చయులై యున్నారు. రాజకీయ స్వాతంత్ర్య సాధనమునందు అనేక కష్టములందుటచేత విదేశీయ పెట్టుబడిదార్లకు ప్రోత్సాహకరమైన కార్యవిధానములను యింతవరకు భారతదేశము నిర్వచించి యుండలేదు. కాని కాలక్రమేణ వారీకార్యమును త్యజించెదరని నేను తలచుచున్నాను. ఈ భయమునకు యెట్టికారణము కనబడదు. భారతదేశము చాలా పెద్దదనుటచేతను అనేక చిక్కు సమస్యలు పరిష్కారము కావలసియుండుటచేతను, భారతదేశము యిప్పుడే స్వతంత్ర దేశమనుటచేతను విదేశీయులు తమపై ఆధిపత్యము నెరపి, తమ్ము కొల్లగొట్టెదరను భయమేర్పడియున్నది." అ. ప్రె.

ఐక్య కేరళ స్థాపన సన్నాహం

న్యూఢిల్లీ, జులై 3: నాలుగురోజుల నుండీ ఇక్కడే వున్న కేరళరాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కేలప్పన్ నేడు రాష్ట్రపతిని, యితర కాంగ్రెస్ నాయకులను కలిసికొని కేరళరాష్ట్రంలో కాంగ్రెస్ స్థితిగతులనుగూర్చి సంభాషించెను.

నిన్న ఆయన గవర్నర్ జనరల్ రాజగోపాలాచారిగారితో మాట్లాడెను. ఐక్య కేరళ నిర్మాణంగూర్చి కేలప్పన్ సంస్థాన శాఖా కార్యదర్శి వి. పి. మీనన్‌తోకూడ మాట్లాడెను.

ఆయన నేడు బొంబాయి ద్వారా మలబారుకు పయనమయ్యెను.

కమ్యూనిస్టుల ప్రతీపవైఖరి

పాండుచేరి, జులై 3: భారత ప్రభుత్వం ఫ్రెంచిఇండియాపట్ల ఘోసిస్టు వైఖరి నవలంబించుచున్నదని ఫ్రెంచిఇండియా కమ్యూనిస్టుపార్టీ కేంద్రసంఘం అతి తీవ్రముగా విమర్శించుచు నిర్ణయమైన ఒక మానిఫెస్టో ప్రకటించినది.

ఫ్రెంచిఇండియా. ఫ్రెంచి యూనియన్‌లోనే ఉంటూ, ఫ్రెంచి కాలనీలతో కలసి మెలసి సోషలిస్టు సమాజమును నిర్మించే ఆదర్శంకంటే క్రమబద్ధంగా పోరాడవలెనని ఈ పార్టీవారు ఇప్పటి ధోరణి.

దక్కన్ ఎయిర్‌వేస్ సర్వీసు రద్దు

నిజాం ప్రభుత్వ ప్రకటన

హైదరాబాద్, జులై 3. ఇండియా ప్రభుత్వము దక్కన్ ఎయిర్‌వేస్ స్వీసును రద్దుచేయుచు నిర్ణయించుట చాల అన్యాయము. ఈ కంపెనీ ప్రారంభింపబడిన గత రెండు సంవత్సరములనుండి కంపెనీవారు నిబంధనలను ఉల్లంఘించినారనిగాని మరేవిధమైన ఫిర్యాదులుగాని లేవు. ఈకంపెనికి తగినంత యంత్రసామగ్రిగాని, పైలెట్లుగాని, లేరని యింతవరకు ఒక్క ఫిర్యాదుకూడ లేదు." అని నిజాం ప్రభుత్వము నేడొక ప్రకటనలో తెలియజేసెను. ఇండియాప్రభుత్వము ఈ చర్య ఎందుకు తీసుకొనవలసి వచ్చినదో కంపెనీకిగాని, నిజాంప్రభుత్వమునకుగాని తెలియజేయలేదు హైదరాబాదునకు అయుధములు రవాణా చేయబడుచున్నవనీ, హైదరాబాదును యితర ప్రాంతములతో ఎట్టి సంబంధంలేకుండా పెరుగవలసిన ఆత్మస్థైర

అమ్మకము

ఆయిల్ ఎక్స్‌పెల్లరులు స్టాండర్డ్ టైపు రు. 9000/- సూపర్ టైపు రు. 10,000/- (ఇండియన్) అస్సి ఉక్కుగేయలు. వెంటనే దెలివరి. రైల్వే బుక్కింగు లభించును.
National Expeller Corporation, Phillaur (Jullundhur)

అమ్మకము

ఆయిల్ యింజనులు, బాయిలర్లు, పంపులు, గ్రైండింగ్ మిల్లు, బెల్టింగ్, ఎలెక్ట్రికల్ మోటార్లు, ఎలెక్ట్రికల్ ఫ్యానులు, ఇంజనీరింగ్ స్టోరులు మొదలైనవి అమ్మబడును. వివరములకు: Ben Ravi & Co, Sambava Chambers, Phirozshah Mehta Road, Fort, Bombay.
"స్వదేశీ" గోల్డు కవరింగు ఆభరణములు.

కావలెను

నన్నిదళములయొక్క ఎక్స్‌సర్వీస్ మెన్ భారతజాతీయ సైన్యములో తిరిగి చేరుటకు వెంటనే కావలయును. ఎక్స్‌రోల్ మెంటు సమయములో సోల్జర్ల బేసిక్ జీతములో 50% కు సమానమగు మొత్తము ఉస్ట్ర్చెన్స్ అలవెన్సుక్రింద ఎక్స్‌సర్వీస్ మెన్‌కు యివ్వబడును. మిగత వివరములకు మీకు దగ్గరగా నుండు దినువ రిక్రూటింగు ఆఫీసుకు వ్రాయుడు.
(1) రిక్రూటింగ్ ఆఫీసరు, హాస్పిటల్ కార్నర్, డెనిడెన్సీరోడ్, బెంగుళూరు.
(2) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, ఓల్డు సి.ఎం.హెచ్. బిల్డింగ్సు కోయంబత్తూరు.
(3) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, పుదుప్పేట, మదరాసు.
(4) అసిస్టెంటు రిక్రూటింగ్ ఆఫీసరు, క్లైవ్ లైన్సు, తిరుచ్చినాపల్లి.

ప్రకటన

నా తమ్ముడు పులవర్తి తాతారావు అను పేరుగలవాడు యితరులయొక్క దుష్సలహాలవల్ల కుటుంబ ఆస్తులను పాడుచేసి దుర్వినియోగమును చేయుచున్నాడు, వాడు మైనరు, కుటుంబ మేనేజిమెంటు నేనే చేయుచున్నాను. యితనికి యే విధమయిన కుటుంబ వ్యాపార సంబంధము లేదు గనుక యితను చేసిన, చేయబోయే ఋణములుగాని కుటుంబ ఆస్తికి నష్టము కలిగించే యే విధమయిన వ్రాతమూలకములు గాని కుటుంబ ఆస్తులను బయిందుచేయ నేరవనిన్నీ, అందుకు కుటుంబ యజమానినగు నేను సముజాయిషీ చెప్ప నవసరము లేదనిన్నీ యిందు మూలముగా యెల్లరకు తెలియచేయుచు నైనది.
పులవర్తి ముత్యాలరావు,
మార్టేరు (ప. గో. జిల్లా).

టెండరు

మదరాసు గవర్నమెంటు ఎలెక్ట్రిసిటి డిపార్టుమెంటు

దిగువపనులకు క్రిందసంతకముదారు చే సీల్డుటెండర్లు తీసుకొనబడును. (1) స్థలము, రోడు, కాలిబాటలు, ఫెన్సింగు వైరాలకు గ్రేడింగు (2) సింగిల్ 'F' పోలుక్వార్టర్లు ఒకబ్లాకు (3) '2G' టైపు క్వార్టర్లు ఒకబ్లాకు (4) సబ్‌స్టేషనులు (5) కృష్ణాజిల్లా, నూజివీడుయందు డిపార్టుమెంటల్ షాప్ స్టేషనులలోని గ్రేయినేజి. టెండర్లు 9-8-1948 సా॥ 3 ని. లోగా ఈ ఆఫీసుకు చేరవలెను.
(1) దిగువ సంతకముదారుగారి (2) డైజవాడలోని, ఆంధ్రసిమెంట్ కంపెనీ యొక్క సూపరింటెండింగ్ యింజనీరుగారి దగ్గిరని, (3) ఏలూరులోని ట్రాన్సుమిషన్ డైరెక్టరుగారి దగ్గిరని, (4) సబ్‌డివిజన్ ఆఫీసు, బెజవాడ, ఎగ్జిక్యూటివు యింజనీరుగారి దగ్గిరని, రు 8-8-0 లు లేదా 2/-లు చెల్లించి తీసుకొనగలరు. టెండరుఫారాలు, మొత్తముల జాబితాందరకున్నూ డిపార్టుమెంటల్ ఫారములలో గడువుకాలమున పంపని టెండర్లు విచారింపబడవు.
సూపరింటెండింగ్ యింజనీరు,
వాచ్‌ఖండ్ హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీం,
వాల్తేరు అడ్మినిస్ట్రేషన్ పోస్టు.
Tel: "Dudumenger"



అందమైన డిజైనులలో 18 క్యారట్ రోల్డ్ గోల్డుపగలు అమ్మబడును. 10 ఏళ్ళ వారంటీ. చేతైనదంగు - మనికనము. ఏజన్సీలకు వ్యాపారోగస్థులకు వ్రాయుడు. వ్యాపారాగు ఉనికము.
N. KRISHNAPPAIA & Co.,
Jewellers, Kadri Road - Mangalore (S. I.)

ఇత్తేహాద్ వార్షిక సమావేశం

ఇండియా - నైజాం రాయబారులపై తీర్మానం

హైదరాబాదు, జులై 3: మజ్లిస్ ఇత్తేహాదుల్ ముస్లిమీన్ వార్షిక మహాసభ నేడు ముగిసిన సందర్భంలో శనివారు హైదరాబాదు పరిస్థితులమీద, పాకిస్తాన్ సంస్థాపనమీద, పాలస్తీనాలో అరబ్బులకు జరుగుచున్న అన్యాయంమీద, ఇండోనీషియన్ ముస్లిముల స్వాతంత్ర్యపోరాటం మీద కొన్ని తీర్మానములను చేసిరి.

బ్రిటిషువారు అధికార సరిత్యాగం చేసి నప్పటినుండీ, ఇండియన్ యూనియన్‌తో ఇస్లాం సాంప్రదాయప్రకారం సంధిచేసుకోవలెననే హైదరాబాదు ఆతురపడుచున్నదనీ, రక్షణ, విదేశ వ్యవహారములు, రాకపోకలు యీ మూడింటి విషయంలోనూ ఇండియాతో సహకరించుటకు నైజాం ఇష్టపడినప్పటికీ, ఇండియా మొండి పట్టుదలమూలమున రాజీప్రయత్నములన్నీ విఫలమయినవనీ మజ్లిస్ మొదటి తీర్మానములో వివరింపబడెను.

ఆర్థిక దిగ్బంధనము, సరిహద్దులలో దౌర్జన్య చర్యలను పురికొల్పుట, భారత ప్రభుత్వమంత్రులు బాధ్యతారహిత ప్రసంగములు చేయుచుండుట, భారతపత్రికలు, రేడియోలు ధారాళముగా ద్వేషప్రచారము చేయుట—ఈ మన్నసనవన్నీ, భారతయూనియన్ సంధిచేసికొనుట కేమాత్రము ఇష్టపడుటలేదని తెల్పుచున్నవనికూడ తీర్మాన మారోపించినది.

"నైజాం చూపుచున్న ఉదారస్వభావంబలహీనతగా పరిగణింపబడినది. జరిగే ప్రతి సంఘటనకు అపార్థము కలిగించుటచే తీరని నష్టము వాటిల్లుచున్నది. యథాతథపు ఒడంబడికను మాటి మాటికీ ఉల్లంఘించుట, సంస్థాన ఆంతరంగిక వ్యవహారములలో జోక్యము చేసికొన ప్రయత్నించుట, వినాశాంశములను ఒక నిష్పాక్షిక మధ్యవర్తిద్వారా పరిష్కరించుకొనుటకు ఇండియా నిరాకరించుట, పదిసెలల నుండీ జరుగుచున్న సంభాషణల ధోరణి, వీనిని బట్టి చూడగా ఇండియా సంధి కేమాత్రమూ సిద్ధపడి యుండలేదని స్పష్టమవుచున్నది.

ఇండియా ఆర్థిక దిగ్బంధనము నమలు చేయుచున్నది, సరిహద్దులలో దురాక్రమణను ప్రేరేపించుచున్నది. ఈ పరిస్థితులలో ఇండియాతో నైజాం తిరిగి సంప్రదించుట కొప్పుకోరారు.

హైదరాబాదుయొక్క సర్వతంత్ర స్వాతంత్ర్యమే మజ్లిస్ ఆదర్శము. దీనికి తిరుగులేదు. పూర్ణస్వాతంత్ర్యమును ఏమాత్రము భంగపరిచే ఒడంబడికనైనా మజ్లిస్ తిరస్కరించివేయును. తిరిగి సంప్రదింపులు ప్రారంభము కావలెనన్నచో యథాతథపు ఒడంబడికను రక్షించుటకు ఇండియా ముందుగా ఒప్పుకోవలెను. నైజాం తనసైఖరిలో ఏమైనా పెద్దమార్పు తీసుకురాగోరినచో దక్కను ముస్లిములంతా దానిని ప్రతిఘటించెదరు.

పరిస్థితులు ఈరీతిగా విషమించుచున్నందున, హైదరాబాదు స్వాతంత్ర్య పోరాటమునకు తగిన అన్ని సన్నాహములను ముజ్లిస్ కార్యవర్గము త్వరగా పూర్తి చేయవలెను. ప్రజలు ముజ్లిస్‌వారిచ్చు ఆదేశములకు ఎదురు చూచుచుండ వలసినదిగా ప్రార్థన." మజ్లిస్ మొదటితీర్మాన మీమేరకే సరిచేసినది.

రెండవ తీర్మానములో ప్రపంచ ముస్లిం రాజ్యములన్నిటి పెద్దదియైన పాకిస్తాన్‌ను సంపాదించగలిగినందుకు జిన్నా ప్రశంసింపబడెను.

మూడవ తీర్మానములో పాలస్తీనా అరబ్‌లలోనికి అమెరికా కాల్వాలు ప్రవేశించుచున్న ప్రతికూలతనుగురించి ఖండింపబడినది. పాలస్తీనా విభజన, యూదురాజ్య నిర్మాణము, ప్రపంచశాంతికి భంగకారణములు కాగలవనీ, హైదరాబాద్‌లో ముస్లిం ప్రభుత్వము, దక్కన్ ముస్లిములు అరబ్‌లకు యథార్థసహాయము చేయవలెననీగూడ తీర్మానింపబడెను.

ఉస్మానాబాద్ కాంగ్రెసు కార్యదర్శి అస్తి జప్తు

బొంబాయి, జులై 2: ఉస్మానాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి విశ్వంభర్‌రావు హరల్కార్ ఆస్తిని నైజాం ప్రభుత్వం జప్తుచేసినట్లు ఒకవార్త తెలుపుచున్నది.

నైజాం పాతదుర్గాల పునరుద్ధరణ

బొంబాయి, జులై 2: బీరంగాబాద్ జిల్లాలోని వాడీ, వాసాయ్ అనే పురాతన కోటలలో నైజాంసైన్యములను నిలిపిఉంచే నిమిత్తం అని బాగు చేయబడుచున్నవనీ, చుట్టుప్రక్కలగస్తీ కాసిటందుకు అక్కడనున్న ఆదివులను ఛేదించి వేస్తున్నట్లూ సంస్థానకాంగ్రెస్ కార్యాలయమునకు వార్తలు వచ్చుచున్నవి.

ఆజంతా గుహలలోని పరకోటలో 400 మంది సైనికులు ఉంచబడినారని మరొకవార్త తెలుపుచున్నది.
(యు. ప్రె.)

పాలస్తీనాలో మళ్లీయుద్ధాన్ని ప్రారంభించుటకు అరబ్బుల నిశ్చయం

బెర్నాడోట్ ప్రతిపాదనలను యూదులు గూడా నిరాకరించినట్లు వినికిడి

లండన్, జులై 3: పాలస్తీనా సమస్యా పరిష్కారమునకు, ఐక్యరాజ్య సమితి మధ్యవర్తి బెర్నాడోట్ సూచించిన ప్రతిపాదనలను, అరబ్బులు త్రోసిపుచ్చిరని, స్వీయ ఆయుధబల సంపత్తిపైనే ఆధారపడి పాలస్తీనాలో అరబ్బులు తిరిగి యుద్ధమును ప్రారంభింప నిశ్చయించుకొనిరని, ట్రాన్సుజోర్డాన్ రాజు అబ్దుల్లా నేడు అమ్మాన్ నగరములో వెల్లడించెను.

"మా ఆయుధబలంపైనే ఆధారపడి, మేము పాలస్తీనాలో తిరిగి యుద్ధమును ప్రారంభించనున్నాము. శాశ్వత ప్రతిష్ఠను గడించుటకో, లేక పరాజితమై నీరస్వర్ణ మలంకరించుటకో యీ రెండింటిలో ఒకటే అరబ్బుల లక్ష్యం. ఖేదమా నాదు పాలస్తీనాలో ఉన్నది. యీ లక్ష్యసాధనకే," అని అబ్దుల్లారాజు, ఆరబ్ రాజధానీ నగరములలో తన పర్యటనానంతరం, అమ్మాన్ నగరములో ప్రసంగించుచూ నెల్లడించెను. అబ్దుల్లా బాగ్దాద్ నుంచి యీ రోజునే ట్రాన్సుజోర్డాన్ రాజధానికి వచ్చెను. పాలస్తీనాసమస్యలో అమెరికన్లు జోక్యం కల్పించుకొనుచున్నారని అరబ్బుల సర్వస్వమును వారు నాశనంచేయుటకే పూనుకొన్నట్లు కన్పిస్తున్నారని అబ్దుల్లారాజు నిందించెను. అరబ్బులు ఇద్దరిక్యత్తతోనున్నారని తుదకు విజయము అరబ్బులదేనని అబ్దుల్లా అనెను.

లోగడ అరబ్బులు సూచించిన ప్లానుచాలా సముచితంగా ఉన్నదని, మధ్యవర్తి ప్రతిపాదనలు, రాయబారములకు తెగిన ప్రాతిపదికగాలేనని, అరబ్బులు కౌంట్ బెర్నాడోట్‌కు స్పష్టపరచినట్లు బెర్నాడోట్‌తో అరబ్‌లీగ్ సమావేశం ముగిసిన అనంతరం, లెబనీస్ ప్రధాని, రియాద్ విల్ సోల్హ్ అనెను.

యూదుల నిరాకరణ

పాలస్తీనా సమస్యా పరిష్కారమునకు బెర్నాడోట్ సూచించిన ప్రతిపాదనలను యూదులుగూడా నిరాకరించినట్లు, కైరోలోని అరబ్‌వర్గములవారు తెలుపుచున్నారు.

బెర్నాడోట్ ప్రతిపాదనల ప్రకారం నెగెట్ అరబ్బులకు పోయినట్లైన యూదు వలస దెబ్బతినునని అదిగాక యీ ప్రతిపాదనలు 'డెడ్' సముద్రపారతీరంలోని పోటాష్ కర్మాగారముల నన్నింటిని ఇజ్రాయిల్‌కు దక్కకుండా చేయునని, జెరూసలెం ఐక్యరాజ్యసమితి ధర్మకర్తృత్వపాలనక్రింద ఉండవలెనని యూదులు అభిప్రాయపడితాత్కారణంగా బెర్నాడోట్ ప్రతిపాదనలను త్రోసిపుచ్చినట్లు తెలియుచున్నది. అరబ్‌లీగ్ రాజకీయశాఖ తాలూకు ముస్తఫాబే అబ్దెల్ మోనిం అరబ్ సమాధానమును బెర్నాడోట్‌కు అందజేసెను. అరబ్‌లీగ్ ఏకగ్రీవంగా ఆమోదించిన యీ సమాధానము చాలా దీర్ఘమైనదని యీయన తెలిపెను. సోమవారంనాడు యూదు సమాధానం తనకు అందగలదని బెర్నాడోట్ తలచుచుండెను: పాలస్తీనాను మరొకరూపంలో విభజించుటే బెర్నాడోట్ ప్రతిపాదనల ఉద్దేశ్యమని, ఏ రూపంలో నైనా సరే పాలస్తీనా విభజనకు అంగీకరించునది లేదని, అసలు యీ విభజన మరకును రాయబారములకు ప్రాతిపదికగా ఉండుటకుగూడా ఒప్పుకొనమని, అరబ్బులు తమ సమాధానములో బెర్నాడోట్‌కు ఖచ్చితముగా చెప్పినట్లు తెలియుచున్నది. సమితి మధ్యవర్తి పాలస్తీనా సమస్యకు కొత్త ప్రతిపాదనలను చేయగలడని తాము ఆశించుచున్నట్లు అరబ్బులు తమ సమాధానములో తెలిపిరి.

నేటిరాత్రి సమావేశములో, అరబ్‌లీగ్, బెర్నాడోట్ ప్రతిపాదనలకు ఎదురు ప్రతిపాదనలు చేయగల అవకాశం లేకపోలేదని అనుకొనుచున్నారు. ఏ ప్రతిపాదనలనైనా సమగ్రముగా పరిశీలించుటకు, సమితి మధ్యవర్తి బెర్నాడోట్‌కు వ్యవధి కావలసినయెడల, యుద్ధ విరమణ గడువును మరి ఈన్నిరోజులు బహుశః ఒక వారంవరకు పొడిగించుటం అవశ్యమనే అభిప్రాయం నేడు స్పష్టంగా కన్పించుచున్నది.

యుద్ధవిరమణ పొడిగింపుకు బెర్నాడోట్ యత్నం

"వచ్చే శుక్రవారం ఉదయం 8 గంటలతో పాలస్తీనాలో యుద్ధవిరమణ గడువు పరిసమాప్తంకాగల ఘడియ ఆసన్నమగుచుండుటచేత, నేను బహు తీవ్రముగా పని చేయవలసి ఉన్నది. యుద్ధ విరమణ గడువును పొడిగించవలెనని నేను అడుగవచ్చు. అయితే ఇది నేటి రాత్రి ఆరబ్‌లీగ్ సమావేశపు పర్యవసానంపై ఆధారపడియుండును." అని బెర్నాడోట్ యీరోజు జిక్కడ పత్రికా విలేఖరులతో సంభాషించుచూ చెప్పుకొనెను.

ఆరబ్ ప్రధానుల సమావేశం

ఈజిప్టు, ట్రాన్సుజోర్డాన్, లెబనాన్, ప్రధానులతో సమాలోచనలు జరుపుటకు కౌంట్ బెర్నాడోట్ ఈ రోజు ఉదయం కైరోకు వచ్చెను. అరబ్‌లీగ్ ఇన్నర్ కౌన్సిల్‌తోనూ, ఈజిప్టు ప్రధానితోనూ, బెర్నాడోట్ చాలాసేపు సంభాషించెను.

అరబ్బుల యుద్ధ సన్నాహాలు

సమితి మధ్యవర్తి బెర్నాడోట్‌తో, అరబ్ సంప్రదింపులు సాగుచున్నప్పటికీ, శుక్రవారం గడువు పూర్తికాగానే యుద్ధమును ప్రారంభించుటకు అరబ్ నాయకులు సన్నాహములు చేయుచునే ఉన్నారు. పాలస్తీనాలో అరబ్ సేనల సర్వసేనాని, ఇరాక్ యుద్ధ కార్యాలయ ప్రధానోద్యోగి అయిన జనరల్ నూర్ ఎల్ డిన్ మహమ్మద్ యీ రోజు కైరోకు వచ్చి, పాలస్తీనాలో మిలిటరీ పరిస్థితిని గురించి అరబ్‌లీగ్‌కు సమగ్రముగ వివరించెను.

కొత్త సైనిక వ్యూహములకు సంబంధించిన ఉత్తర్వులు నిన్న సిరియా సేనానులకు అందచేయబడినవని, యుద్ధ విరమణ గడువు ముగియగానే, యీ వ్యూహములను ఓరు అమలు జరిపెదరని తెలియుచున్నది. డమాస్కస్‌లోని "నేషనల్ డిఫెన్సు" తాలూకు వారందరూ వెంటనే పనిలో చేరవలెనని ఆదేశించుచూ, వారికలవుర్దు చేయబడెను.

కాశ్మీర్ యుద్ధం

శత్రుస్థావరాలపై దాడులు

శ్రీనగర్, జులై 1: గడచిన 3 రోజులుగా స్కార్దూలోనూ, జూజీలీ, లే, రంగముల లోనూ శత్రువులు సాగించుచున్న దాడులను మన సైన్యములు జయప్రదముగా ప్రతిఘటించినవి; గూరెజ్ వద్దనూ చకోతీ రంగములోనూ జరిగిన సంఘర్షణలలో శత్రువులకు అపారమైన జననష్టం సంభవించినది. అని ఏ. పి. ఐ. ప్రత్యేక విలేఖరి శ్రీనగర్‌నుండి వ్రాయుచున్నాడు.

కాశ్మీర్ లోయలో చకోతీ ప్రాంతమునందు ప్రయాణమై పోవుచున్న ఒక శత్రువాహన శ్రేణిపై మన విమానములు అగ్నివర్షం కురిపించినవి; దాడిజరిగిన తరువాత 8 టన్నుల లారీలు, జీప్‌కార్లు అనేకం తగలబడుచూ కనిపించినవి.

నీర్‌కంఠపర్వతము మనకైవసమైన తరువాత అక్కడినుండి జనదిరిగి పారిపోతున్న శత్రుశేషమును మన సైనికులు చాలా దూరము వెన్నంటితరిమికొట్టిరి. ఈ పేటలో 8 మందిరుసులు అనేక కంచరదాడిదలు హతమైనట్లు తెలియుచున్నది. జూన్ 28 వ తేదీరాత్రి శత్రుసైన్యములు స్వస్థలో ఉన్న మనస్థానరములపైప్రేరేపముగాశతిఘ్ని కాల్పులు జరిపినవి. మనసైన్యములు శత్రుదాడిని జయప్రదంగా ఎదుర్కొన్నవి. ఇక్కడఉన్న మన దండుపట్టుకు వినూనములు స్వస్థలను తీసుకొనివెళ్లి జాగ్రత్తగా పదిలపేసినవి. 3 రోజుల క్రితం భారతీయ సైన్యములు ఇక్కడ గురెజ్‌ను చేజిక్కించుకున్నప్పుడు, శత్రువులకు అపారమైన జననష్టం సంభవించిందని తెలియుచున్నది. ఇంతవరకు దుండగుల శవములు 260 దాకా కనిపించినవట; వీటిలో 48 ఇంకా పాతిపెట్టబడలేదు. మనసైన్యములకు కనుచూపు మేరలో రోజూ ఏవో కొత్త గోరీలు కనపడుకూనే ఉన్నవి. శత్రువులు పారిపోతూ చాలా ఆయుధసామగ్రి వదలిపెట్టిపోయినారు; అనేక మధ్యరకం మరతుపాకులు, మరతుపాకిసర్లు, 3 పిస్తోళ్లు, మందుగుండు సామాను, విమాన విధ్వంసక తుపాకులలో ఉపయోగించే మందు, 3 పటాలములకు సరిపడు సంకేత సంచేహార పరికరములూ మన సేనల కైవసమైనవి.

బారిలారంగంలో మన శతఘ్నులు శత్రువుల మరతుపాకులను ధ్వంసంచేసినవి. ఈ రంగంలో శత్రువు అనుదినము అదనపు బలములను చేకూర్చుకొనుచున్నాడు.

లడఖ్‌లోయలో, లేక ఈశాన్యంగా 50 మైళ్ల దూరంలోఉన్న భాలత్రి వంతెను శత్రువులు పడగొట్టుటకు ప్రయత్నించగా మన సైన్యములు వారిని ఎదుర్కొని తరిమివేసినవి. నూబాలోయలో బియాస్ గ్రంగ్టోవద్దకూడా శత్రువులో సంఘర్షణ జరిగెను.

ఒలింపిక్ హాకీజట్టు విజయం

మదరాసు జట్టును సులభముగా ఓడించెను

చెన్నపురి, జూలై 4: భారతీయ ఒలింపిక్ హాకీజట్టు నిన్న సాయంత్రం చెన్నపట్నంలో రెండవపోటీ ఆడి అఖిల మదరాసు జట్టును అతి సులభముగా 7-1 గోలులతో చిపాకు యం. సి. సి. ఆటస్థలమందు ఓడించెను. ప్రేక్షకులు ఆవరణలో స్థలమున్నంతవరకు నిండియుండిరి. ఒలింపిక్ జట్టు డిఫెన్సు చాలా బలీయముగా నుండెను. ముఖ్యంగా త్రిలోచన్‌సింగ్, అస్లామ్ హుసేన్‌గార్లు ఎదురిజట్టు ఆటకాండ్రను బంతిని కొట్టుకొనిరచ్చిన ప్రతిపర్యాయము ఆద్భుతముగా ప్రతిఘటిస్తూ తమ పక్షమును రక్షించిరి. గోటకీపర్ భాస్కరన్ (మైసూరు) కూడా కొన్ని కష్టమైన బంతులను ఆపి గోలునుకాపాడిరి.

ఫార్వర్డులలో బాబు, లతీఫ్, కిషన్ కడు ప్రశంసార్హముగా ఆడి తమ జట్టు విజయానికి మిక్కిలి తోడ్పడిరి. మొదటి అరగంటలో బాబు లతీఫ్, చెరో ఒక గోలు గావించిరి.

రెండో అరగంటలో లతీఫ్, బాబు, ఫ్లాకన్ తతిమ్యా 5 గోలులు గావించి తమ జట్టుకు అద్భుత విజయము చేకూర్చిరి. భారతీయులు ఒలింపిక్ జట్టు కాండ్రుల ఆట వెనుక ధ్యాన్సందు నాయకత్వమును ప్రపంచబిగదనును గెలిచిన జట్టు ఆట గాండ్రులకు విశేష ఆకర్షణీయముగా లేకపోయినమూ భారతీయ ఆటకాండ్రు మంచి సామర్థ్యమును ప్రదర్శించిరి. మదరాసుజట్టు మొదటి అరగంటలో కొంతవరకు శక్తికొలది భారతీయులకు పోటీ నొసగిరి కాని తరువాత అలసిపోయినమీదట వారిని ప్రతిఘటించ లేకపోయిరి. మదరాసుజట్టు తరపున పురుషోత్తం ఒక గోలునుమాత్రం వేయగల్గెను.

కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీసభ

చెన్నపురి, జులై 2: మదరాసు కాంగ్రెస్ శాసనసభ్యుల పార్టీ కార్యవర్గ సభ జులై 12 తే జరుగును.

శ్రీయుతులు బి. గోపాల రెడ్డి, కళా వెంకట్రావు, కే. చంద్రమౌళి, మాధవ మీనన్, హాజీ అబ్దుల్ సత్తార్ ఇసాక్ సీట్ గార్లు ప్రజాపరిషత్తు సభ్యత్వానికి రాజీనామా సమర్పించిన కారణమున ఏర్పడ్డ ఖాళీస్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులను నిర్ణయించువిషయమై ఆలోచన జరుగును.

కాంగ్రెస్ శాసనసభ్యులపార్టీ రాబోవుసభ యేనాడు జరుపవలెనన్నే సంగతి కూడా ఆనాడు కార్యవర్గంవారు నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

బంగనపల్లి నవాబు మృతి

చెన్నపురి, జూలై 2: బంగనపల్లి నవాబు నిన్నటిరోజున చనిపోయినట్లు మదరాసు ప్రభుత్వమునకు సమాచారం అందినది. మదరాసు ప్రభుత్వంవారు నవాబుగారి కుటుంబమునకు తమ సానుభూతి సందేశమును పంపినారు.

రేషనుకేసుల విచారణకు ప్రత్యేక మేజిస్ట్రేటు

మదరాసు, జూలై 3: రేషనింగ్ నిబంధనల అతిక్రమణ కేసులను తొందరగా విచారణచేసి తీర్పులు చెప్పేందుకుగాను శ్రీ యం. కే. నారాయణస్వామి అయ్యర్ గౌరవరాజధాని మేజిస్ట్రేటు ప్రత్యేకంగా జూలై 2వ తేదీనుండి జార్జిటౌనును పోలీసు కోర్టులో నియమింపబడియున్నారు.

ఉద్యోగుల నియామకం

మదరాసు ప్రభుత్వ ఆయుర్వేద వైద్య కళాశాలలో శ్రీ ఎం.మల్లిఖార్జునరావుగారు ఆయుర్వేద తెలుగు లెక్చరర్ ప్రొఫెసర్‌గాను, ఎం.వి. చంకటరాఘవాచార్‌గారు ఆయుర్వేద తమిళ లెక్చరర్ ప్రొఫెసరుగాను, సి. ఎం. కుప్పుస్వామిగారు సిద్ధ లెక్చరర్ ప్రొఫెసరుగాను నియమింపబడిరి.

మద్రాసు రేడియో

మంగళవారం, జూలై 6

మదరాసు 2.

7 స్వాగతం. 7-10 తె. వార్తలు. 7-30 వై. తాతెయ్య, క్లారియొనెట్. 8 ఇ. వార్తలు. 8-30 ఎన్. వైద్య. 1 మహిళాసుండలి—మాటలు పేర్చిన చిలుక. అతిథోరణి ఉపాధ్యాయుని భార్య స్వానుభవం. 1-30 ఇ. వార్తలు. 2-5 తె. వార్తలు. 2-15 హైస్కూలు బాలురకు తెలుగు. 4 ప్రాథమిక బాలురకు తెలుగు. 5-30 ఎ. ఎన్. చెంగల్వరాయన్ పిడలు. 6 ఇ. వార్తలు. 6-30 గ్రామస్తులకు, ఆరోగ్య ప్రయోజనాలు. సుధారిని పాట. 7-15 తె. వార్తలు. 7-30 విద్యుచ్ఛక్తి వినియోగం—డాక్టర్ ఎల్. రావుగారి ప్రసంగం. 7-45 కుంభకోణం రాజమాణిక్యం పిళ్లై ఫిడిలు. ఇతర వేళలందు ఫిల్మ్ కార్యక్రమములు.

గోవాడలో అగ్నిప్రమాదం

నిడుదవోలు, జూన్ 30: ఇక్కడకు సమీపమున ఉన్న గోవాడ గ్రామంలో అగ్నిప్రమాదం సంభవించి 2 గృహములు, 2 గడ్డివాములు, ఒక పశువులకొట్టము దహనమైపోయినవి. ఒక బియ్యం మిల్లు కొంత భాగముకూడ దహనమైపోయెను. నష్టము సుమారు 40 వేలుండునని అంచనా వేయబడినది.

సంగుపాలెం కోదూరులో నిన్న అగ్నిప్రమాదం సంభవించి 40 యిండ్లు, 4 గడ్డివాములుదహనమైపోయినవి. నష్టము సుమారు 30 వేలుండునని తెలియుచున్నది. స్వ.వి.



హెడ్డాఫీసు: 32, థియేటర్‌రోడు, కలకత్తా

జస్టిస్ వెంకటరమణయ్య అండ్ సన్సు
మద్రాసు 4 (ఫోన్ నం॥ 9139.)
బ్రాంచీలు:-బొంబాయి 4, కలకత్తా, బళ్ళారి, బెజవాడ
విజయనగరం.



PEN MAN INK CO.,
68, Harrison Road, CALCUTTA.

Why pay more!!



When you can have 6 Valves 2 Bands Universal Radio at mere.....
Rs. 199/-
F. O. R. YOUR RAILWAY STATION
ARATONE RADIO
THE PODAR TRADING CO. LTD.
PODAR CHAMBERS
PARSEE BAZAR STREET
FORT BOMBAY

ప్రత్యేక బేరములు
(28-6-48 నుండి కొద్దిరోజులవరకు)
సెంట్రల్ డిపార్టుమెంటులో చీరలు:
బనారస్ 25-50% తగ్గింపు
బంగుపూరు 25% ,,
బంగాల్ రు. 25-8-0 ఒక్కటి
కంజీవరం 25% తగ్గింపు
కంగాల్ 25% ,,
నేటి నుండి
50 డిజైనులు సిల్కు-సూటింగులు, నూలు అండ్ సిల్కు డ్రెస్ పదార్థములు 25% తగ్గింపు.
KEWALRAMS
THE WHITE SHOP,
9-13 RATTAN BAZAAR, MADRAS

చిత్రకోట ఉబ్బసము మందు
(రిజిస్టర్డు)
ఒక్కమోతాదు 21-7-48 నేడు పొర్డమినాడు తీసుకొంటే పుల్సరు నయమగును. దత్తర్ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో జరుపవలెను
Shubh Chintak Karyalaya,
Chitrakot, Dist. Banda U. P.



ప్యారీ & కంపెనీ మద్రాసు.
శ్రేష్ఠమగు మిఠాయిలు తయారు చేయువారు.

తిరుచానూరులో కలరా

4 గురి మరణం

తిరుపతి, జూలై 2: ఇక్కడకు సమీపంలోనున్న తిరుచానూరు గ్రామంలో కలరా ప్రారంభమై యిప్పటికి 4 గురు మరణించిరి. వ్యాధి ఉధృతం యింకను తగ్గలేదు.

దేవస్థానస్టోర్సులో దొంగతనం

తిరుపతి - దేవస్థానస్టోర్సులోని ఒక అటెండరు మొన్న స్టోర్సుపట్టు దాబాపు రు 1500 లను సంగ్రహించి మదరాసునకు పారిపోగా మదరాసు పోలీసులు అతనిని అరెస్టుచేసిరి. దొంగిలించిన సొమ్ములో కొంతిమాత్రమే పోలీసులు స్వాధీనం చేసుకొనిరి. (స్వ. వి)

విద్యాలయాలలో మతబోధ

తిరుపతి దేవస్థానం కమిటీ తీర్మానం

తిరుపతి, జూన్ 28: తిరుమల తిరుపతి దేవస్థానం కమిటీవారు నిన్న సర్ గోపతి నారాయణస్వామి శెట్టిగారి అధ్యక్షతను సమావేశమై దేవస్థానమునకు చెందిన కళాశాలలో హిందూమతమును గూర్చి పాఠములు చెప్పుట చాల అవుసరమనియు, గనుక చెన్నపట్నంలోని విశేషకానంబా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ డి. ఎస్. శర్మగారి సలహా ప్రకారం యీ తరగతులు పాఠశాలలో ఏర్పరుచుటకు చర్య తీసుకోవలయునని కమిషనర్ గారిని కమిటీవారు వుత్తర్వు ఇచ్చిరి.

దేవస్థానం అకౌంట్సు ఆఫీసర్ దేవస్థానం సెక్రటరీగారిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయుగా ఆ విషయమై విచారించి తగు చర్యలు తీసుకొని తమకు తెలుపవలెనని ప్రభుత్వము వుత్తర్వులు పంపెను. ఇందుకు ఒక వుపసంఘమును నియమించడమైనది. స్వ. వి.

శ్రీ గోపాలరెడ్డిగారి తిరుపతియాత్ర

తిరుపతి, జూలై 1: ఆర్థిక మంత్రి శ్రీ కొజవాడ గోపాలరెడ్డిగారు నేడిచ్చటికి వచ్చిరి. పొద్దున శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనం చేసుకొని, సాయంత్రం కాళహస్తి మీదుగా చెన్నపట్నం బయలుదేరిరి. (స్వ. వి.)

తిరుత్తనిలో పిపా మంచినీరు

అర్ధరూపాయి

నగరి, జూలై 2: తిరుత్తని, పుత్తూరులలో పిపా మంచినీరు అర్ధరూపాయి వంతున అమ్ముచున్నారు. ఈపట్టణములలో నీటికరవు రోజు రోజునకు పెరిగిపోవుచున్నది. మధ్యతరగతివారు, బీదలు త్రాగుటకు నీరు దొరకక చాల యిబ్బంది పడుచున్నారు. స్వ. వి.

యండ్లూరి అచ్చమ్మ హత్య కేసు

ముద్దాయిలు సెషెన్సుకు పంపబడిరి

నిడుబ్రోలు, జూలై 1: బాపట్ల సబ్ మాజిస్ట్రేటు అబ్దుల్ అజీజ్ మొహిద్దీన్ సాహెబుగారు జనవరి 12న యండ్లూరి అచ్చమ్మను హత్యచేసినారని మండ్రు సంగిరెడ్డి రావు, గుమ్మడికొండ వెంకటయ్య, యాతాటి రాజారావు, గోళ్లపూడి యల్లమంద, మండ్రు గేబ్రియల్, మండ్రు యేసయ్య అను హరిజనులపై పెట్టబడిన కేసును విచారించి ఐ. పి. సి. 302 సెక్షన్ కింద ముద్దాయిలను సెషన్సు విచారణకు పంపిరి. పైముద్దాయిలు జనవరి 12 రాత్రి యండ్లూరి అచ్చమ్మయింటిలో ప్రవేశించి, ఆమెను హత్యచేసి, ఆమె దగ్గరనున్న నగలను దొంగిలించినారని పోయిరని ప్రాసిక్యూషన్ వాదము. ముద్దాయిలలో మండ్రు సంగీతరావు, యాతాటి రాజారావు, మండ్రు యేసయ్యలు జామీనుమీద విడుదల చేయబడిరి. మిగిలినముగ్గురు రిమాండులో నుంచబడిరి. అసిస్టెంటు పబ్లిక్ ప్రాసిక్యూటరు ప్రాసిక్యూషన్ తరపున, వల్లూరు వంకట్రామయ్యగారు ముద్దాయిల పక్షమున వాదించిరి. స్వ. వి.

మదనపల్లిలో క్షయరోగ నివారణ ప్రచారం

జులై ఆఖరువారంలో ప్రారంభం

మదనపల్లి, జూన్ 30: ప్రపంచఆరోగ్య సంఘం వారు మదనపల్లిలో జులై ఆఖరువారంలో క్షయరోగ పరిశీలన, క్షయరోగవ్యాధి నివారణ ప్రచారం ప్రారంభించదలచిరని తెలియుచున్నది. ఆ ప్రారంభోత్సవమునకు కేంద్రప్రభుత్వ ఆరోగ్య మంత్రిణి శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ హాజరు కాగలదనికూడ తెలియుచున్నది.

గుంటూరులో గవర్నరు దంపతులు

అమరావతీ సందర్శనం

గుంటూరు, జులై 2: మదరాసు గవర్నరు దంపతులు సపరివారంగా నిన్న ఉదయం యిక్కడకు 6 మైళ్ల దూరములోనున్న లామ్‌ఫారంనకు వెళ్లిరి. అక్కడ లామ్ వ్యవసాయ కేంద్రఉద్యోగులు, నరసింహారావు, టి. శేషాచలం నాయుడుగార్లు గవర్నరుదంపతులకు స్వాగతమిచ్చిరి. గవర్నరుగారు ఒంగోలు ఎద్దులనుగురించి కొన్ని ప్రశ్నలడిగి తెలుసుకొనిరి. నరసింహారావుగారు, శేషాచలం నాయుడుగార్లు గవర్నరుగారికి కేంద్రములో జరుగుచున్న పనినిగురించి తెలియజేసిరి. ఈ కేంద్రమునుగురించి దాదాపు 80 వేల రూపాయలను ప్రభుత్వము ఖర్చుపెట్టినదనీ, కాని 10 వేల రూపాయల ఆదాయమువుమాత్రమే వచ్చినదనీ గవర్నరుగారికి తెలియజేయబడెను. గవర్నరుగారు గుంటూరుజిల్లాలో వర్జీనియా పొగాకు సందువిషయమై తెలుసుకొనిరి. తర్వాత గవర్నరుదంపతులు సపరివారంగా గుంటూరును 21 మైళ్ళ దూరంలోనున్న అమరావతికి వెళ్ళి బౌద్ధయుగము నాటి శిల్పకళా సంపదను చూచిరి. గుంటూరు నుండి అమరావతికి గవర్నరుగారితో వెళ్ళిన హిందూకళాశాలాధ్యాపకులు డా॥ మారేమండ రామారావుగారు గవర్నరు దంపతులకు బౌద్ధయుగమునాటి శిల్పకళా వైశిష్ట్యమును గురించి విపులంగా తెలియజేసిరి. అక్కడనుండి గవర్నరుదంపతులు సపరివారంగా తిరిగి గుంటూరునకు వచ్చిరి. కొంతసేపు విశ్రాంతితీసుకొన్న తర్వాత గవర్నరుగారు జిల్లాకలెక్టరుగారితో మాజీ ఉద్యోగుల సహకార హోటారురవాణా సంఘమునకు వెళ్ళిరి. అక్కడ. కె. పున్నయ్య, డైరెక్టరువారికి స్వాగతమిచ్చిరి. వ్యాపార దృష్టితో ఈసంస్థను నడపవలసిందని గవర్నరుగారు డైరెక్టర్లకు సలహానిచ్చిరి.

అమరావతినుండి వచ్చిన తర్వాత గవర్నరుదంపతీమణి సపరివారంగా కమ్మర్ ఆప్పుతిని దర్శించుటకు వెళ్ళెను. అక్కడ లేడీ డాక్టరు చాకో, ల్యూక్‌గార్లు గవర్నరు సతీమణికి స్వాగతమిచ్చిరి. అక్కడనుండి లేడీ మునిసిపల్ మాతాశిశు వైద్యశాలను దర్శించుటకు వెళ్లెను. లేడీ డాక్టరు వి. వి. శ్రీనివాసరావుగారు గవర్నరు సతీమణికి స్వాగతమిచ్చెను. గవర్నరుసతీమణి బీదస్త్రీలకు చీరలను, పిల్లలకు చొక్కాలను పంచిపెట్టెను. తర్వాత గవర్నరుసతీమణి స్థానికప్రభుత్వ ఆస్పత్రిని దర్శించెను. వస్త్రవనితా సౌకర్యములు తగినంతలేనీ, వాటివిషయమై తగు శ్రద్ధ తీసుకొనవలసిందనీ లేడీసైన ఆస్పత్రి అధికారులతో చెప్పెను. అక్కడనుండి కలెక్టరు బంగళాకువెళ్ళెను. అక్కడ జిల్లా యోగక్షేమనిధి సంఘ సభ్యులు లేడీసైకి స్వాగతమిచ్చిరి. సంఘ సభ్యులు శ్రీ పి. వి. కృష్ణయ్యగారిని జిల్లా సంఘముచేసినపనిని సంగ్రహముగా చెప్పిరి. గవర్నరుసతీమణి సంఘముచేయుచున్నకృషిని అభినందించుచు నిధికివిరాళములను సేకరించుటకు కొన్నిమార్గములను సూచించెను. సంఘము తగు శ్రద్ధతీసుకొని పనిచేయకపోయినచో ఈ కార్యక్రమము విఫలమగునని నిర్వహించబడదని లేడీసైచెప్పెను. తాను రాష్ట్రపతునుచదలి త్వరలో వెళ్లనున్నాననీ, స్థానికసంఘముల వారే యీ కార్యక్రమమును కొనసాగించవలసిందని కూడా లేడీసై చెప్పెను. (స్వ. వి.)

జానకశంకరయ్యగారి వితరణ

మోరి, జూన్ 26: అంతర్వేదిపాలెం ఫిర్కా డెలవప్‌మెంటు ట్రస్టువారి ఆధ్వర్యమున నిర్మింపబడుతున్న మలికిపురం హైస్కూలుకి యీ గ్రామవాసులైన శ్రీ జానకశంకరయ్యగారు రు 5000/-లు విరాళముగా నిచ్చిరి. ట్రస్టు అధ్యక్షుడు కార్యదర్శులు నుప్పర్తి వెంకటరత్నం, రుద్రరాజు రామలింగరాజుగార్లు నేడు ఈవిరాళం తీసికొని బిగి. ఈ హైస్కూలు జులై ఒకటవతేదీని ప్రారంభమగును.”

ముద్దాల రామకృష్ణయ్యగారి వితరణ

పీరవారం, జూన్ 30: ఈ పూరి వాస్తవ్యులు శ్రీ ముద్దాల రామకృష్ణయ్యగారు స్థానిక హైస్కూలు భవనమునకు ఇరవై వేల రూపాయలు విరాళమిచ్చిరి. (ఆ. వి.)

శ్రీ విద్యారణ్య విజ్ఞానసమితి కార్యవర్గ సమావేశం

హోస్పేట, జూన్ 27: శ్రీ విద్యారణ్య విజ్ఞానసమితి కార్యవర్గసభ్యులు మొన్న సమావేశమై హంపికి వచ్చు యాత్రీకుల ఉపయోగార్థం వంట పాత్రలను సేకరించుటకును, హంపిలో ఒక ప్రాథమిక పాఠశాలను ప్రారంభించుటకును, రథోత్సవంరోజున బీదలకు అన్నదానము చేయుటకును తీర్మానించిరి. (స్వ. వి.)

రజాకార దుండగములకు ఏలూరు ముస్లిముల నిరసన

బహిరంగసభలో విజాం ప్రభుత్వధోరణి విమర్శ

ఏలూరు, జూన్ 28: ప్రస్తుత హైద్రాబాదు పరిస్థితుల నింహావలోకనకై, ఆంధ్ర యూనియన్ అండ్ ప్రోగ్రెసుకమిటీవారి ఆధ్వర్యమున, ఏలూరు ముస్లిముల బహిరంగసభయొకటి నిన్న సాయంకాలం పశ్చిమగోదావరి జిల్లాకలెక్టరు శ్రీ బి. మాధవరావునాయుడుగారి అధ్యక్షతన జరిగెను. సహకారమునకు మహారు మూడువేలమంది ముస్లిములు హాజరయిరి. ఎం. ఎం. ఆదానీగారు ఉపన్యసించుచు, ఏలూరులో హిందువులు ముస్లిములు అనాదిగా పరస్పర సహృద్భావముతో నివసించుచున్నారనీ, ప్రస్తుతం హైదరాబాదు రాయబారాలు విఫలమైనందున ముస్లిములు తమ భవిష్యత్ కార్యక్రమము నిర్ణయించుకోవలసి ఉందనీ అనిరి. ఒక ఏలూరులోనేకాక యావదాంధ్రదేశంలోని ముస్లిములు ఇండియన్ యూనియన్‌పట్ల తమ భక్తివిశ్వాసములను యిదివరకే అనేకమార్లు వెల్లడించియున్నారు. దేశభక్తి ఇస్లాము మతధర్మములలో ఒకటిగా యున్నది. అట్టి సమయంలో, హైదరాబాదు ముస్లిము నాయకులు భారత యూనియన్ ముస్లిముల విషయమై మోపుచున్న నిందలు అక్రమమైనవి. యూనియన్‌లో ముస్లిములు పంచమాంగదళంగా పనిచేస్తారని వారు తలుస్తుంటే అది వట్టి భ్రమ. ఆంధ్ర ముస్లిములు తమ దేశరక్షణకోసం ఆత్మార్పణం చేయడానికి సిద్ధంగాఉన్నారు. ప్రస్తుత 'నిజామిజమ్' ఇస్లాము మతమునకు పూర్తిగ వ్యతిరేకముగా యున్నది. ఇస్లాము మతమునకు ప్రజాస్వామికమే మూలసూత్రమని ఎల్లకాలమునకే. కనుక ఆంధ్రముస్లిములందరూ ప్రభుత్వం ముందు తీసికొనబోవు న్యాయములో పూర్తిగా సహకరింపవలెనని కోరుచున్నాను.

తర్వాత అధ్యక్షులు, హైదరాబాదుకు మిక్షిలి సమీపంలో ఉండికూడా, సంగోదావరి జిల్లాలో హిందువులు, ముస్లిములు పరస్పర సహృద్భావముతో నివసించుచుండుట మిగుల ముదావహమనిరి.

అనంతరం సభవారు, భారతయూనియన్ యెడల తమ సంపూర్ణ భక్తి విశ్వాసములు ప్రకటించుచు ఒక తీర్మానమున్ను హైదరాబాదు నాయకులు చేయుచున్న ఉపన్యాసముల యెడల, రజాకార్లు చేయుచున్న దుండగముల యెడల తమ తీవ్ర నిరసన తెలుపుచు మరొక తీర్మానము ఏకగ్రీవముగా చేసిరి. తర్వాత, ప్రస్తుతం ఈ ముస్లిం నియోజకవర్గము తరపున మద్రాసు ఎసెంబ్లీకి ఎన్నుకోబడిన ప్రతినిధి చాలా కాలముగా అంతర్రాష్ట్రములోనే ఉన్నందునను, దేశనాశకరమైన లీగ్ పంథానే అనుసరిస్తున్నందునను, ఆతడు వెంటనే తన సభ్యత్వానికి రాజీనామా యివ్వవలసిందని తీర్మానించిరి. పిమ్మట చాలమంది ముస్లిములు కాంగ్రెసు సభ్యులుగా చేరిరి.

ఆతర్వాత శాంతి సంఘము నొకదానిని స్థాపించేనిమిత్తం అచటనే మరొక సభ జరిగెను. మాగంటి బాపినీడు గారధ్యక్షత వహించిరి. వారు యూనియన్ ముస్లిములందరూ, దేశమంతటా ఈ విధంగానే బహిరంగసభలు జేయవలెనని సూచించారు. ఎవరైనా వస్తే వారిని వెంటనే పోలీసువారికి పట్టివ్వవలెనని ఉద్బోధించిరి. స్వ. వి.

తెనాలితాలూకా గ్రామకాంగ్రెస్ అధ్యక్ష కార్యదర్శుల సమావేశం

తెనాలి, జూన్ 30: ఈ తాలూకా గ్రామ కాంగ్రెసు అధ్యక్ష కార్యదర్శుల సమావేశం శ్రీ జాస్తి బసవ పున్నయ్యగారి అధ్యక్షతన గత వారంలో యిక్కడ జరిగెను. కమ్యూనిస్టుల విద్రోహచర్యలను ఖండించుచు ఒక తీర్మానం చేసిరి. ఈ తాలూకాలో టి. ఎస్. ఓ. ద్వారా పంపిణీ అయిన కూపన్లకు మాత్రమే వ్యాపారాఖవారు ఎఱువులను సప్లయి చేయవలెను. ఇతర ప్రదేశములనుండి వచ్చిన కూపన్లకు సప్లయి చేయరాదు. అని తీర్మానించిరి.

విజయవాడ తాలూకా కాంగ్రెసు సమావేశం

విజయవాడ, జూన్ 28: ఈ తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న శ్రీ సుంకర సుబ్బారావుగారి అధ్యక్షతను జరిగెను. గాంధీజీ స్మారకనిధికి తాలూకా కాంగ్రెసు సభ్యులు వారివారి గ్రామములలో తిరిగి విరివిగా విరాళములు సేకరించవలెను. కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగకరంగా ప్రవర్తించుచున్న 'ప్రోగ్రెసివ్ కాంగ్రెసు వర్కర్సు' సంఘముపై తగు చర్య తీసుకొనవలసిందని జిల్లా కాంగ్రెసునకు సిఫార్సుచేయడమైనది అని తీర్మానించిరి. కమ్యూనిస్టు పార్టీ చర్యల నరికట్టుటకు వివిధ గ్రామాలలో కాంగ్రెసు ప్రచారము చేయుటకు నిర్ణయించిరి.

విశాఖపై ఎలెక్షను

రెవిన్యూ మంత్రి కళావెంకట్రావుగారు ఇటుల వ్రాయుచున్నారు:

ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు సంయుక్త కార్యదర్శి సర్దార్ శ్రీ గౌతు లచ్చన్నగారు విశాఖపట్నం తూర్పు గోదావరిజిల్లాల కార్మిక నియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగ నిలుపబడియున్నారు. లచ్చన్నగారు తన పిన్నవాటినుండి భారతదేశ స్వాతంత్ర్యసంపాదన వుద్యమములలో పాల్గొని ప్రశంసనీయమగు సేవచేసిరి. అంతేకాక కీర్తిశేషులైన పుల్లెల శ్యామసుందరరావుగారితో కలసి రైతువుద్యమమును ఉత్తరవిశాఖజిల్లాలో నిర్మించి ప్రజానీకమునకు తోడ్పడిరి. ఇటువంటి వారిని కార్మికనియోజకవర్గమునకు కాంగ్రెస్ అభ్యర్థిగ నిర్ణయించుట చాల సంతోషమైన విషయం.

భారతదేశ రాజకీయములలో ప్రజాయుల సంస్థ కాంగ్రెసుకు మించినది లేదు. శ్రీ లచ్చన్నగారిని ఒక కమ్యూనిస్టు, ఒక సోషలిస్టు అభ్యర్థి ఎదిరించుచున్నారు. కార్మికక్షేమ కోద్యమమునకు కాంగ్రెస్ చేసినసేవనుస్మరించినచో ఇతర రాజకీయ కక్షీలకు ఈ విషయంలో స్థానములేదు. కావున కార్మికక నియోజకవర్గములోని ఓటర్లందరు తమ ఓట్లను శ్రీసర్దార్ లచ్చన్నగారికి ఇచ్చి కాంగ్రెసుయొక్క అఖండ విజయమునకు తోడ్పడవలసిందని కోరుచున్నాను.”

ప్రొద్దుటూరు బాలికా పాఠశాల ప్రారంభోత్సవం

ప్రొద్దుటూరు, జూన్ 29: స్థానిక ప్రభుత్వ బాలికా మాధ్యమికపాఠశాల ప్రారంభోత్సవం బళ్లారి పాఠశాలల ఇన్‌స్పెక్ట్రెసు శ్రీమతి ఏ.కోటమ్మగారు నిన్న జరిపిరి. ఈ పాఠశాలకు ప్రత్యేకంగా ఒక భవనమును నిర్మించుటకు పూనుకొనవలసిందనియు, మధ్యాహ్న కాలములో బీద బాలికలకు భోజనసౌకర్యమును ఉచితంగా ఏర్పాటుచేయించవలెనియు కోటమ్మగారు చెప్పిరి. శ్రీ నాగరాజు శర్మగారు ప్రసంగించుచు, యిటువంటి విద్యాసంస్థలు నిర్విఘ్నంగా కొనసాగుటకు ప్రజాసహకారమవసరమని చెప్పిరి. ప్రధానోపాధ్యాయిని నారాయణమ్మగారి వందన సమర్పణతో సభ ముగిసెను. (స్వ. వి.)

ఏలూరు గాంధీజాతీయ విద్యాలయమున మార్పులు

ఏలూరు, జూన్ 26. స్థానిక గాంధీజాతీయ విద్యాలయంలో ప్రస్తుతమున్న ప్రాథమిక విద్యాపాఠశాలను ఎత్తివేసి, ఆస్థానే యూరల్ కాలేజీ నొకదానిని, ప్రాతిపదిక విద్యాసంస్థ నొకదానిని నిర్వహించేందుకు విద్యాలయ నిర్వాహకులు నేడు సమావేశమై నిర్ణయించిరి. ఈ సందర్భంలో ప్రభుత్వంతో ఉత్తర ప్రత్యుత్తరాలు నడిపి, తగు ఏర్పాట్లు చేయుటకు విద్యాలయ ఉపాధ్యక్షుడు, కొమ్మాలపాటి సూర్యనారాయణగారికి అధికారం ఇచ్చిరి.

ముడివల్లి గ్రామంలో ప్రాతిపదిక విద్యాపాఠశాల

నగరి జూన్ 28: ఈ ఫిర్కా ముడివల్లి గ్రామంలో నిన్న శ్రీ ఆర్. వెంకటరెడ్డి (ఎం. ఎల్. ఏ.)గారు బేసిక్ పాఠశాల ప్రారంభోత్సవం జరిపినారు. జిల్లా విద్యాశాఖాధికారి, రంగయ్య నాయుడుగారు, ఫిర్కా అభివృద్ధి శాఖోద్యోగి పి. ఆర్. కుమారస్వామి పిల్లెగారు యితర ప్రముఖులు ఉత్సవంలో పాల్గొనిరి. ఈ పాఠశాలకు సంవత్సరమునకు, బోర్డు నుండి రు 1500 గ్రాంటును యిప్పించుటకు జిల్లా విద్యాశాఖాధికారిగారు అంగీకరించిరి. (స్వ. వి.)

మచిలీపట్నం కోట ప్రత్యేకజైలుగా మార్పు

విజయవాడ, జూలై 2: ఇచ్చట అరెస్టు అయిన 160 మంది ముస్లిములను మచిలీపట్నం కోటకుమార్చిరి. వీరిలో ప్రముఖ ముస్లిం లీగరు నూరుద్దీన్ కూడ ఉండిరి. జిల్లాలోని సబ్ జైళ్లన్ని నిండిపోయినందున కొత్తగాఅరెస్టు చేసినవారిని పెట్టుటకు కోటను ప్రత్యేక జైలుగా మార్పు చేసిరి. స్వ. వి.

గన్నవరం తాలూకా కాంగ్రెస్ సమావేశం

గన్నవరం, జూన్ 27: ఈ తాలూకా కాంగ్రెసు సర్వసభ్య సమావేశం మొన్న వీరంకిలాకులో జరిగెను. ప్రస్తుతం ప్రభుత్వమువారు సేకరించిన ధాన్యమునకు మిల్లునకు 6 అ. లు తగ్గించుచున్నారు. ఈ తగ్గింపును వెంటనే రద్దుచేయవలెను. నిజాం సంస్థానములలో రక్షణ ఏర్పాట్లు ఎక్కువ చేయవలెను. జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సభ్యుడు శ్రీ నల్లపాటి వెంకట్రామయ్యగారిని వెంటనే విడుదలచేయవలెను. కాంగ్రెసులో మరియొక పక్షము ప్రోగ్రెసివు కాంగ్రెసువర్కర్సు అను పేరుతో పనిచేయుచు కాంగ్రెసు ప్రతిష్ఠకు భంగకరముగా ప్రవర్తించుచున్నది. కాబట్టి యీ విషయమై జిల్లా రాష్ట్రకాంగ్రెసు సంఘములు తగు చర్య తీసుకొనవలెను. అని తీర్మానించిరి.

సంగ్రహ వార్తలు

“తిరుపూరు పంచాయతీకోర్టు సభ్యులు పి. డి. ఇస్రాయిలుగారి అధ్యక్షతన ఈ నెల 28 న సమావేశమై శ్రీ పసుపులేటి సత్యనారాయణగారిని పంచాయతీకోర్టు అధ్యక్షునిగా ఎన్నుకొనిరి. వీరు తాలూకా కాంగ్రెసు సభ్యులు.

తిరువన్నమలై శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామికి దాదాపు 50 వేల రూ వ్యయముతో జులై 12 న మహాకుంభాభిషేకము జరుపనిశ్చయించి దేవాలయాధికారులు ఏర్పాట్లుచురుకుగాచేయుచున్నారు.

కాకినాడ ఈశ్వర గ్రంథాలయంలో పురపాలక సంఘాధ్యక్షులు డా॥ ఇంటి సీతాపతిరావుగారు యిటీవల వేడియో ప్రారంభోత్సవంజరిపిరి.

తాడేపల్లిగూడెం క్రైస్తవులు యీ నెల 25 న సమావేశమై మదరాసు ప్రభుత్వ మద్యనిషేధ మంత్రి జేనియల్ థామస్‌గారి మరణమునకు సంతాపము తెలియజేసిరి.

పీపురుపల్లి తాలూకా కృష్ణదేవలంగ్రామంలోని శ్రీరామలింగస్వామి దేవాలయములోనికి యీ నెల 18 న హరిజనులకు ప్రవేశమివ్వబడెను.

పశ్చిమ గోదావరిజిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్యాలయము మార్టేగు గ్రామంనుండి భీమవరం తాలూకా 'ఉండి' గ్రామమునకు మార్చబడినది.

సభలుసమావేశములు

జులై 3, 4 తేదీలలో విజయవాడలో జరుగునని లోగడ ప్రకటింపబడిన భాషాపయుక్త రాష్ట్రసమితి ఆంధ్రదేశ మహాసభ, కారణాంతరములచే వాయిదా వేయడమైనదని ఆహ్వాన సంఘ కార్యదర్శిగారు వ్రాసిరి.

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ సర్వసభ్య సమావేశము జులై 11 న చిత్తూరులో జిల్లాకాంగ్రెసు కార్యాలయంలో జరుగును.

తేపల్లెతాలూకా రాజకీయ బాధితుల మహాసభ యీ నెల 9 న తేపల్లెలో జరుగును.

కర్నూలుజిల్లా కాంగ్రెస్ సంఘ సర్వసభ్య సమావేశము యీ నెల 10 న కర్నూలులో జరుగును.

భాషాప్రయుక్త రాష్ట్రసమితి: ఆంధ్రదేశ మహాసభ ఆహ్వానసంఘ సమావేశం యీ నెల 6 న విజయవాడ రామమోహన గ్రంథాలయంలో జరుగును.

గుడివాడ తాలూకా కమ్యూనిస్టు ముఖ్యుల అరెస్టు

గుడివాడ, జులై 1: ఈ తాలూకా కమ్యూనిస్టు ముఖ్యులు కోగంటి గోపాలకృష్ణయ్య, వీరమాచనేని ప్రసాదరావు, అట్లూరి నారాయణప్రసాద్, కొల్లి మోహనదాస్, కొల్లి రామయ్య, నర్రా ఆంజనేయులు, వెండ్యాల వెంకటసుబ్బయ్యగార్లను స్థానిక పోలీసు సర్కిల్ ఇన్‌స్పెక్టరు, సబ్ ఇన్‌స్పెక్టర్లు స్పెషల్ బ్రాంచివారి సహాయంతో పట్టుకొని అరెస్టు చేసిరి. వీరందరిని స్థానిక సబ్ జైలులో వుంచిరి. స్వ. వి.

చినసందిపాడులో అగ్నిప్రమాదం

72 ఇండ్లు పరశురాముప్రీతి

దేవరపల్లి, జూన్ 29: బాపట్లతాలూకా చినసందిపాడు గ్రామంలో మొన్న మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించి 72 యిండ్లు దహనమైపోయినవి. నష్టము చాల సంభవించినదని తెలియుచున్నది.

వీరేశ్వరపురంలో అగ్నిప్రమాదం

తాడేపల్లిగూడెం, జూన్ 30: ఈ తాలూకా వీరేశ్వరపురం హరిజనపల్లెలో మొన్న ఉదయం అగ్నిప్రమాదం సంభవించి చాల పూరియిండ్లు దహనమైపోయినవి. నష్టము సుమారు 10 వేల రూపాయలుండునని అంచనా వెయ్యబడినది.

కాటకూటేశ్వరం గ్రామంలో అగ్నిప్రమాదం

నిడదవోలు, జూన్ 28: ఇక్కడ 3 మైళ్ళ దూరంలోనున్న కాటకూటేశ్వరం గ్రామంలో గత రాత్రి 11 గం అగ్నిప్రమాదం సంభవించి 32 యిండ్లు దహనమైపోయినవి. ఈప్రమాదంవలన నష్టపడిన వారందరు బీదలే. స్వ. వి.

అక్కారంపల్లి గ్రామంలో అగ్నిప్రమాదం

తిరుపతి, జులై 2: ఇక్కడకు సమీపంలో నున్న అక్కారంపల్లి గ్రామంలో నిన్న అగ్ని ప్రమాదం సంభవించి సుమారు 15 యిండ్లు దహనమైపోయినవి. నష్టము సుమారు 5 వేల రూపాయలుండునని అంచనా వెయ్యబడినది. స్వ. వి.

ఇష్టపడే రిటయిలు స్టోరు
కలముల వ్యాపారములో అద్భుతము.
నోరెక్స్ 16
నాన్—సెల్ఫ్—ఫిల్లింగ్
కారదు-ఒకేమారిగా నీరాపారుటకు డ్రాబాక్ ఇంక్ ఫీడ్-బలము సున్నితమైన వ్రాతకు తగియుండు పైక్రో ఇరిడియమ్ సాయింటుగల ఎక్కువగాను పనిచేయు-కోడ్లు గోడ్లు కిప్పున్న కట్టున్న-పురుషులకుమాత్రమే ఇవ్వబడు గొట్టములు-పురస్త్రీలకుగా సిరాపట్టుకు-నిరవధికంగా చేయబడినట్టివి-ఒక్కసారి వాడితే కాలపర్యంతంసుఖమైన వ్రాతకుపనికివచ్చేవి కలము.
పెంటనే కూపనును పోస్టు ద్వారా పంపండి
చిమలూన్
20, సుందరరామ చెట్టి స్ట్రీట్, (సెంట్రల్ పై. యస్. సి. ఎ. ప్రక్కన) మదరాస్-1
అయ్యా,
నాకు.....నోరెక్స్ కలములును, కలము ఒకటికి రూ. 18-14-0 చొప్పున. V.P. గా పంపండి.
పోస్టేజి అణా. 10
వెవ్రాలు .....
పేరు .....
అడ్రసు .....
సరుకు కొద్దిగా మాత్రమే వచ్చియున్నందున టోకున అమ్మకము లేదు

ఈస్టు ఏషియాటిక్ లైన్సు
S. S. “సెరంపూర్”
విశాఖపట్టణము నుండి 12/14 జూలై ప్రాంతంలో
కాకినాడ నుండి 14/16 జూలై ,,
మదరాసు నుండి 16/18 జూలై ,,
సరాసరి
కొలంబో, ఏడెన్, పోర్టుసెడ్, అలెగ్జాండ్రియా, జనీవా, మార్సెయిల్సు, బార్సిలోనా, టాంజీరు, ఆంట్వర్పు, రోటర్‌డాం, హాంబర్గు, కోపెన్‌హాగన్‌లకు
సరకులను తీసుకొనిపోవును.
కావలసిన స్థల వివరములందు విగువవారిని కలుసుకొనుడు.
మెసర్సు శరత్ ఛటర్జీ అండ్ కో., విశాఖపట్టణము.
,, డి. ఎస్. నారాయణ అండ్ కో., కాకినాడ.
,, ఈస్ట్ ఏషియాటిక్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్, మద్రాసు.

ప్రకటన
MADURA
LAKSHMI
READYMADE GARMENTS
మా మద్రాసు సేల్సుడిపోను 17.6.48 తేది నుండి నెం. 235, గోవిందప్పనాయకన్ వీధికి ("ఆర్యభవన్"రు ఎదురుగా) మార్చితిమని తెలుపుటకు సంతసించుచున్నాము.
"లక్ష్మి" రెడిమేడ్ సేల్సుడిపో, 235 గోవిందప్పనాయకన్ వీధి, మద్రాసు 1.
హెడ్డాఫీసు: మధుర.

బాధలనొప్పులనుండి సత్వర విముక్తి
ఆ నొప్పులను వెంటనే తరిమివేయును. కొన్నిచుక్కలు జామా ఆయిల్ రాచి దుద్దితే చెబుతలకాయ నొప్పి అయినా మాయమగును. ఈ అద్భుత చికిత్సను ఒకసారి చూడుడు.
జామా ఆయిల్
హోల్ సేల్ కెమిస్టులు, డ్రగ్గిస్టులు,
95, వైనియప్పనాయకవీధి, పి. టి. మదరాసు 3.

భమిడిపాటి కామేశ్వరరావుగారచనలు
11 సంపుటాలు సిద్ధముగా ఉన్నవి. ఒక్కొక్కటి ఒక్కొక్కరూపాయి ఇంకా ఇతరులవి సవలలు నాటకాలు కథలపుస్తకాలు చాలా ఉన్నవి. అన్ని బుక్ పాయింటులలోనూ దొరకును. సరస్వతీపవర్ ప్రెస్, రాజమండ్రి.

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty St, G. T. Madras.